నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 20-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:122 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## లక్నోలో నాలుగేళ్ల బాలికపై 'డిజిటల్ అత్యాచారం

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో నాలుగేళ్ల బాలికపై జరిగిన లైంగిక వేధింపు ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనను 'డిజిటల్ అత్యాచారం'గా పరిగణిస్తున్నారు. జులై 14న జరిగిన ఈ దారుణ ఘటనలో స్కూల్ వ్యాన్ డ్రైవర్ మొహమ్మద్ ఆరిఫ్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఇందిరానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది

## అన్యమతస్తులపై టీటీడీ వేటు...

అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను టీటీడీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. టీటీడీలో పనిచేస్తూ క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నట్టు విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదక ఆధారంగా సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్లపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందిస్తూ... తమ డిమాండ్ మేరకు అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు.

### సీజేగా జస్టిస్ ఏకే సింగ్
# ప్రమాణ స్వీకారం

- తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్.
- హైకోర్టు సీజేగా ప్రమాణం చేసిన జస్టిస్ అపరేష్ సింగ్.
- జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణస్వీకారానికి హాజరైన సీఎం



హైదరాబాద్,జూలై19,(నిజం చెపుతాం): తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ శనివారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ, సీపీలు పాల్గొన్నారు. కలకత్తా హైకోర్టుకు బదిలీ అయిన జస్టిస్ సుజోయ్ పాల్ స్థానంలో జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులవుతారు. ఆయన ఏప్రిల్ 17, 2023 నుండి త్రిపుర హైకోర్టు(ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. గతంలో, ఆయన జార?ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జనవరి 2012లో జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జనవరి 2014లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ న్యాయవాద ప్రముఖుల కుటుంబం నుండి వచ్చారు.

### 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక
# వ్యవస్థగా భారత్

- అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతూ ముందుకు వెళుతున్నామన్న అమిత్ షా
- మోదీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానానికి వచ్చిందన్న అమిత్ షా
- 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతామన్న అమిత్ షా

న్యూఢిల్లీ,జూలై19,(నిజం చెపుతాం) 2027 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ శరవేగంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ, 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు.గడిచిన పదేళ్లలో దేశాభివృద్ధి 60 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించినట్లు అమిత్ షా వెల్లడించారు. వాజ్ పేయి హయాంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా



ఎదిగిందని, మోదీ పాలనలో నాలుగో స్థానానికి చేరుకుందని, త్వరలోనే మూడో స్థానానికి ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టేందుకు మోదీ సంకల్పించారని ఆయన పునరుద్ఘాటించారు.ప్రస్తుతం ఆర్థిక ర్యాంకింగ్స్‌లో అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే భారత్ కంటే ముందున్నాయని ఆయన గుర్తు చేశారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని అధిగమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దీని కోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వాణిజ్య నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ కంపెనీలను ఆహ్వానించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.


02

### హైదరాబాద్‌లో
# భారీ వర్షం..

- ఉప్పల్, నాగోల్, ఎల్బీనగర్, నల్లకుంట, సికింద్రాబాద్ సహా పలు ప్రాంతాల్లో వర్షం
- ప్రధాన రహదారుల పైకి చేరిన నీరు
- పంజాగుట్ట-లింగంపల్లి రహదారులో నెమ్మదించిన వాహనాలు

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా
# చర్యలు తీసుకుంటాం

- కులగణనపై 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన రిటైర్డ్ జడ్జి సుదర్శన్ రెడ్డి కమిటీ
- బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలుకు కులగణన ఉపయోగపడుతుందన్న సీఎం
- కులగణన కేవలం డేటా సేకరణ మాత్రమే కాదు.. మెగా హెల్త్ చెకప్: రేవంత్ రెడ్డి


02



02

### 2019 ఎన్నికల ముందు నేను
# మోసపోయాను

- తిరుపతిలో సీఎం చంద్రబాబు పర్యటన
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరు
- పరిసరాలే కాదు... సమాజం కూడా క్లీన్ గా ఉండాలని వెల్లడి
- ఇంట్లో చెత్తను ఊడ్చినట్టే రాజకీయ నేరస్తులను కూడా ఊడ్చిపారేయాలని పిలుపు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తిరుపతిలో పర్యటించారు. నగరంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. పరిసరాలే కాకుండా సమాజం కూడా క్లీన్ గా ఉండాలన్నారు.

### జై తెలంగాణ అనని సీఎం పాలనలో మహనీయులకు
# అవమానాలు

- గంభీరావుపేటలో జయశంకర్ విగ్రహ గద్దె కూల్చివేత
- అనుమతులు లేవంటూ కూల్చివేసిన అధికారులు
- గద్దెను కూల్చివేయడం దారుణమన్న కవిత

02




### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం
# సాధిస్తాం

- త్వరలో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక
- ఉప ఎన్నికలో గెలుపుపై పార్టీల ధీమా
- కాంగ్రెస్‌దే విజయమన్న మహేశ్ కుమార్ గౌడ్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ గత నెలలో మృతి చెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక రానుంది. ఈ ఉప ఎన్నికలో గెలుపుపై అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని అన్నారు. అంతకుముందు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీ గౌడ్, సంజయ్ గౌడ్ పార్టీలో చేరగా, వారికి మహేశ్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



### శ్రీశైలం ప్రాజెక్టుకు మళ్లీ
# పెరిగిన వరద

- ఎగువన కురుస్తున్న వర్షాలతో నిండుగా ప్రవహిస్తున్న కృష్ణానది
- జూరాల 15 గేట్లు ఎత్తివేత
- శ్రీశైలం ప్రస్తుత నీటిమట్టం 881.60 అడుగులు

ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణానది నిండుగా ప్రవహిస్తోంది. జూరాల ప్రాజెక్టు 15 గేట్లను ఎత్తివేశారు. దీంతో, శ్రీశైలం డ్యామ్ కు భారీగా వరద నీరు చేరుతోంది.శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 881.60 అడుగులుగా ఉంది. డ్యామ్ నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా... ప్రస్తుత నీటిమట్టం 126.561గా ఉంది. వరద ప్రవాహం పెరిగితే ప్రాజెక్టు గేట్లను మళ్లీ ఎత్తే అవకాశం ఉంది. ప్రాజెక్టు కుడి, ఎడమ వైపు విద్యుత్ కేంద్రాల ద్వారా నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 19(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి గ్రామానికి హెచ్.ఎం.డి.ఏ నిధుల ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయలకు సంబంధించి సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం కొరకు శనివారం రోజు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వరిగంటి ఆంజనేయులు గౌడ్ మాజీ సర్పంచులు వరిగంటి నాగయ్య గౌడ్,బొమ్మరపు బాల్ రాజు మాజీ ఉపసర్పంచ్ కోట సత్యనారాయణ మాజీ వార్డు సభ్యులు బొమ్మారపు కొండల్,బాంద్ర చంద్రమౌళి,రాంపల్లి ఉప్పలయ్య,మండల పార్టీ అధ్యక్షులు, ఎలిమినేటి కృష్ణారెడ్డి బ్లాక్ అద్యక్షులు చిక్కుల వెంకటేష్,ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ వివిధ మండల నాయకులు,గ్రామ



నాయకులు వరిగంటి బాలయ్య గౌడ్,గుండ్లపల్లి కృష్ణ,బిక్షపతి,మల్లేష్ రఫీ,అన్వార్,యాకుబ్,శ్రీనివాస్,ఆంజనేయులు, భాను,అఖిల్,చరణ్ మల్లికార్జున్,గణేష్,గ్రామ ప్రజలు,మహిళలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ నూతన అధ్యక్షులు కార్యదర్శిని ప్రమాణ స్వీకారం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 19(నిజం చెపుతాం) రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ 2025-26 రోటరీ సంవత్సరం ఇన్స్టాలేషన్ సెర్మనీలో డాక్టర్ పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి అధ్యక్షులుగా, చిదురుకంటి సిద్ధిరాములు కార్యదర్శిలుగా ప్రమాణ స్వీకారం చేయించిన డాక్టర్ సోమవరపు రాంప్రసాద్ రోటరీ గవర్నర్ ఈ కార్యక్రమములో దాస జగదీశ్వర్ అసిస్టెంట్ గవర్నర్,గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ కాకతీయ రిజియన్, ఎండి హనీఫ్ మెమన్,డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి,సద్ది వెంకటరెడ్డి,పకీరు కొండల్ రెడ్డి,బలిసిగురి యాదగిరి కోశాధికారి,భువనగిరి రోటరీ క్లబ్ మాజి అధ్యక్షులు,రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి,రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్



అధ్యక్షులు,కార్యదర్శులు,సభ్యులు,భువనగిరి పట్టణ ప్రముఖులు,రోటరీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 19(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని అనంతారం గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,హెచ్ఎండీఏ నిధులతో 40 లక్షల రూపాయలతో,అంగన్వాడి బిల్డింగ్ 12లక్షల రూపాయలతో,ఎస్సీ సబ్ ప్లాన్ 5 లక్షల రూపాయలతో,డి.ఎం.ఆఫ్ 5లక్షల రూపాయలతో ఆర్.డబ్ల్యూ.ఎస్ 2లక్షల రూపాయలతో,ఇ.జి.ఎస్ 10లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శనివారం రోజు శంకుస్థాపన చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పకీరు కొండల్ రెడ్డి,ఎర్ర



శ్రీరాములు,విట్టల్ వెంకటేష్,సల్ల పండు,చిగురు పెల్లి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తదితరు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతికి పరామర్శ

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి

మోటకొండూరు: 19(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బోడిగే బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతున్న అని విషయం తెలిసిన వెంటనే ఆయనను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెమూతల సంతోష్,సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి,ఓర్సు యాదగిరి,పంతుల భూపాల్,మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజబోయిన రంజిత్,యాదాద్రి భువనగిరి జిల్లా



యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏకు సంతోష్ రెడ్డి,కళ్ళెం నర్సింహ్మా మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు డిండిపోలీసు వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.

డిండి జులై 19, నిజంచెపుతాం డిండి మండల కేంద్రంలో నల్గొండ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు స్థానిక స్టేషన్ ఆఫీసర్ రాజు ఆధ్వర్యంలో నల్గొండ పోలీస్ కళాబృందం వారిచే నిర్వహించడం జరిగింది. స్టేషన్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ చిన్నపిల్లల కు వారి తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని, చిన్న చిన్న పొరపాట్లు జరిగిన తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అని తల్లిదండ్రులకు హెచ్చరించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు అధికంగా సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల మధ్యన జరుగుతాయని అలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ గంజాయి మాదకద్రవ్యాలు అధికంగా వినియోగిస్తున్నారని యువకులు విద్యార్థులు వాడుతున్నారని మా దృష్టికి వచ్చిందని ఇప్పటినుండి చాలా జాగ్రత్తగా పోలీస్ ఆధ్వరంలో తగు చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. మరియు ద్విచక్ర వాహనాలు నడిపే క్రమంలో తలకు




హెల్మెట్ వాడాలని హెల్మెట్ ద్వారా ప్రాణహాని జరగదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మండల ప్రజలు యువతి యువకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం సాధిస్తాం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ గత నెలలో మృతి చెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక రానుంది. ఈ ఉప ఎన్నికలో గెలుపుపై అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని అన్నారు.. అంతకుముందు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీ గౌడ్, సంజయ్ గౌడ్ పార్టీలో చేరగా, వారికి మహేశ్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# జై తెలంగాణ అనని సీఎం పాలనలో మహనీయులకు అవమానాలు జరుగుతున్నాయి: కవిత

ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ గద్దెను అధికారులు కూల్చేశారు. నమాజ్ చెరువు కట్ట శివారులో విగ్రహ ఏర్పాటు పనులకు ఎలాంటి పర్మిషన్లు లేవంటూ ఇరిగేషన్ శాఖ అధికారులు గద్దెను జేసీబీతో నేలమట్టం చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని చెప్పారు. నమాజ్ చెరువు కట్టపై ఆయన విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను కూల్చివేయడం దారుణమని అన్నారు. జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి పాలనలో తెలంగాణ మహనీయులకు ఇలాంటి అవమానాలు జరగడం మనసును కలచి వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి జయశంకర్ సార్ విగ్రహ ఏర్పాటుకు అనుమతిని ఇవ్వాలని... గద్దెను నిర్దాక్షిణ్యంగా కూల్చి వేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కులగణన కేవలం డేటా సేకరణ మాత్రమే కాదు.. మెగా హెల్త్ చెకప్: రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో నిర్వహించనున్న కులగణన కేవలం డేటా సేకరణ మాత్రమే కాదని, ఇది తెలంగాణ రాష్ట్ర మెగా హెల్త్ చెకప్ కు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలుకు కులగణన ఎంతగానో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్ఆర్డీలో ముఖ్యమంత్రితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కమిటీ చేసిన సూచనలపై మంత్రివర్గంలో చర్చించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న వ్యత్యాసాలు, వాటికి గల కారణాలను అధ్యయనం చేయాలని సూచించారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నిర్వహించిన ఈ సర్వే చారిత్రాత్మకమైనదని ఆయన అన్నారు. ఇది దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది.

# హైదరాబాద్‌లో భారీ వర్షం.. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ నగరంలో ఇవాళ కూడా భారీ వర్షం కురిసింది. ఉప్పల్, ఎల్బీనగర్, నాగోల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, విద్యానగర్, నల్లకుంట, సికింద్రాబాద్, జవహర్ నగర్, మారేడ్‌పల్లి, చిలకలగూడ, కూకట్‌పల్లితో పాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరంలో కురిసిన వర్షానికి ప్రధాన రహదారులపైకి నీరు చేరింది. దీంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. పంజాగుట్ట-లింగంపల్లి మార్గంలో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. బేగంపేట ప్రాంతంలో కూడా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ నిలిచిపోయింది

# 2019 ఎన్నికల ముందు నేను మోసపోయాను

చంద్రబాబు"రాజకీయాలు కలుషితమయ్యాయి. నేర చరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్తను ఊడ్చేసినట్లుగానే రాజకీయాల్లో ఉన్న మలినాన్ని కూడా క్లీన్ చేయాలి. నేర రాజకీయాలు మనకు అవసరమా? వాటిని అడ్డుకోలేమా? ప్రజలు ఆలోచన చేయాలి. 2019 ఎన్నికలకు ముందు నేను మోసపోయాను. సాక్షి అని ఒక పత్రిక పెట్టారు. దాంతో చేసేవన్నీ వెధవ పనులే. పేరు మాత్రం సాక్షి. బాబాయ్ గుండెపోటుతో చనిపోయాడని సాక్షిలో వేశారు. సాయంత్రానికి గొడ్డలిపోటు అని డ్రామాలాడారు. చివరకు నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి పత్రికలో రాశారు. ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు. మళ్లీ మళ్లీ మోసం చేస్తే మనం మోసపోవాలా?" అని సీఎం ప్రశ్నించారు. చిత్తూరులో పులివెందుల రాజకీయంఇటీవల బంగారుపాళ్యం రైతుల దగ్గరకు వచ్చి హడావుడచేశాడు. మన ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో టన్ను మామిడికి టన్నుకు రూ.12 వేలు ఇచ్చేలా చేసింది. ప్రభుత్వం తరపున రూ.4 వేలు, కొనుగోలుదారులు రూ.8 వేలు చెల్లించే ఏర్పాట్లు చేశాం. రైతుల పరామర్శకు వచ్చి రోడ్లపై మామిడి పండ్లు పోసి పులివెందుల రాజకీయం చేశాడు. హత్యా రాజకీయాలు నా జీవితంలో లేవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని, ప్రజలకు భద్రతకు కల్పించాలని భావించాను. హింసా రాజకీయాలు నా దగ్గర కుదరవు. గత ఐదేళ్లలో ప్రజలకు స్వేచ్ఛ లేదు. ఎన్డీఏ వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారు.ప్రాజెక్టులు పూర్తిచేసి రుణం తీర్చుంటారాయలసీమకు నీళ్లు తెచ్చింది టీడీపీనే. హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగుగంగ ప్రారంభించింది ఎన్టీఆర్ . తెలుగుగంగ ద్వారా తిరుపతికి నీరు అందించాం. తిరుపతిలో గరుడ వారధి నిర్మించి మేమే. వారధిని అలిపిరి వరకూ తీసుకెళితే, ఆ దుర్మార్గులు మధ్యలో ఆపే ప్రయత్నం చేశారు. అవిలాల చెరువు సుందరీకరణను అడ్డుకున్నారు. రూ.3,850 కోట్లతో హంద్రీనీవా పనులు చేసి నీళ్లు విడుదల చేశాను. త్వరలో కుప్పం వరకూ నీరు అందిస్తాం. వెంకన్న చెంతకు హంద్రీనీవా నీరు వస్తుంది. మల్లెమడుగు ప్రాజెక్టు, బాలాజీ రిజర్వాయర్ రావాలి. మూలపేట చెరువు, కల్యాణ డ్యామ్‌కు నీళ్లు తీసుకొస్తాం. సోమశిల , స్వర్ణముఖి లింక్ కెనాల్ తీసుకొచ్చి వాటిని బాలాజీ రిజర్వాయర్‌కు కలుపుతాం. వీటిమధ్యలో వేణుగోపాల సాగర్ వస్తుంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి నేను పుట్టిన చిత్తూరుజిల్లా రుణం తీర్చుకుంటా.

# మరో నయీంలా మైనంపల్లి వ్యవహరిస్తున్నారు: దాసోజు శ్రవణ్

కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మరో నయీం మాదిరి మైనంపల్లి వ్యవహరిస్తూ... బీఆర్ఎస్ కార్యకర్తలను భయాందోళనలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ లో రౌడీయిజానికి అడ్డూ అదుపూ లేదని చెప్పడానికి మల్కాజ్ గిరి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని శ్రవణ్ మండిపడ్డారు. ఇది రౌడీ పాలనా? లేక ప్రజాపాలనా? అనేది సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మైనంపల్లిలో మార్పు వస్తుందేమోనని ఇన్నాళ్లు ఎదురు చూశామని... కానీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. ఈరోజు గాంధీభవన్ లో మాట్లాడుతూ కేటీఆర్, బీఆర్ఎస్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చెప్పారు. చీమలపుట్టలోకి పాములు చొరబడనట్టు మల్కాజిగిరిలోకి మైనంపల్లి చొరబడి రౌడీయిజం చేస్తున్నాడని మండిపడ్డారు. మైనంపల్లిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినప్పుడు ఆయన కాళ్లు మొక్కిన మైనంపల్లి.... ఈరోజు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆయనకు ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ విశ్వాసం లేకుండా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.

# అన్యమతస్తులపై టీటీడీ వేటు... బండి సంజయ్ స్పందన

అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను టీటీడీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. టీటీడీలో పనిచేస్తూ క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నట్టు విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదక ఆధారంగా సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్లపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందిస్తూ... తమ డిమాండ్ మేరకు అన్యమతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని... ఇప్పటికీ తిరుమలలో హిందువులు కానివారు వందల మంది పనిచేస్తున్నారని అన్నారు. హిందువులు పవిత్రంగా భావించే అలాంటి స్థలంలో ఇతర మతస్తులకు స్థానం లేదని చెప్పారు. మిగిలిన అన్యమత ఉద్యోగులను కూడా వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే కుంభంకు వినతి పత్రం అందజేసిన తాజ్పూర్ గ్రామస్తులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:జూలై 19(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామస్తులు శ్రీ శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని గ్రామంలో ఎవరి ప్రమేయం లేకుండా దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీని వేశారని అట్టి కమిటీని రద్దు చేయాలని తాజ్పూర్ గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...ఎవరికి తెలవకుండా ఎవరి ప్రమేయం లేకుండా శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయం కమిటీని వెయ్యడం చాలా దారుణమని అన్నారు. అట్టి కమిటీని తక్షణమే రద్దుచేసి గ్రామంలోని అందరి అభిప్రాయం తీసుకొని నూతన కమిటీని వేయాలని కోరారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు



నాగరాజు,గిరిబాబు మైసయ్య వెంకటేష్ గోవర్ధన్ కిరణ్ సందీప్,రామకృష్ణ,మధు,కృష్ణ,రాములు,నరసింహ,రాజు,కొండల్,భాస్కర్, మహేష్,నరసింహ,రమేష్,బాలయ్య,పోచయ్య,శంకరయ్య,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలి

నేరేడుచర్ల, జులై 19(నిజం చెపుతాం న్యూస్): ఆగస్టు 13న హైదరాబాదులో జరిగేచేయూత పింఛన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యడవెల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు చింత సతీష్ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఆరుగ్యారంటీల పథకాలలో చేయుత పెన్షన్ దారులైన వికలాంగులకు 4000 రూపాయలనుండి 6000 రూపాయల వరకు పెంచుతామనిహామీవృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీతా కార్మికులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలకు పెంచుతామని నేటికీ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న పెంచుతామన్న పెన్షన్లు పెంచకపోవడం దారుణమని ఆయన అన్నారు. ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే చేయూత పింఛన్ దారుల మహాగర్జనను



విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ హమ్మద్ ఖాన్, సీనియర్ నాయకులు చెక్క లక్ష్మణరావు, వెంకటయ్య, ప్రదీప్ ,గోపి, శివ ,అబ్బాస్ ,వేణు ,సతీష్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి పరీక్షల్లో జిల్లాస్థాయి ప్రధమ ర్యాంకు తోపాటు ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

కోదాడ, జూలై 19 ( నిజం చెపుతాం) ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని శనివారం నాడు ఉదయం 10 గంటలకు జరిగిన కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్న కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని వెంకటరత్నం బాబు గారు అన్నారు.ఈ విద్యార్థుల అభినందన సభకి మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు సలీం షరీఫ్ గారు అధ్యక్షత వహించారు. కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ ఆధ్వర్యంలో గత ఎస్ఎస్సి పరీక్షలలో జిల్లా ప్రధమ ర్యాంకు సాధించి ట్రిపుల్ ఐటీ సీట్లు పొందిన తాళ్లూరి రేఖ శ్రీ కి 5000 రూపాయలు రూపాయలు అలాగే ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన నరేంద్రకు 5000 రూపాయలు చొప్పున మొత్తం పదివేల రూపాయలను వారికి క్యాష్ బహుమతి అందించడం జరిగింది. జిల్లాస్థాయి ర్యాంకు, ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించటం కోసం కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని సంఘ నాయకులు అభినందించారు. భవిష్యత్తులో వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని సంఘ నాయకులు తెలిపారు. ఈ అభినందన సభ



కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, రెడ్లకుంట మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరు హనుమంతరావు, రావెళ్ళ కృష్ణారావు, వేమూరు విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్ వేమూరు రామయ్య ఉపాధ్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# దొడ్డా నారాయణరావు కి ఘన నివాళు లర్పించిన సిపిఐ నేత ధనుంజయ నాయుడు

నేరేడుచర్ల, 19(నిజం చెపుతాం న్యూస్):సామాన్య ప్రజల హృదయాలలో మట్టి మనిషిగా ఎదిగి మానవతా విలువలకు ప్రతిరూపంగా దొడ్డ నారాయణరావు నిలిచారని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం నాడు నేరేడుచర్ల మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు సంతాప సభ నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... సుమారు 39 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగాఉన్నప్పటికీ ఏనాడు కూడా అవినీతికి తావులేని సపరిపాలన అందించేందుకు తన యావత్ జీవితం కృషి చేశారని, చిలుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన కాలవలు సుమారు 1400 ఎకరాల భూములను నిరుపేదలకు అందేలా కృషి చేసిన మహనీయుడని, అనేక మంది ఇల్లు లేని వారిని సమీకరించి ఆమరణ నిరాహార దీక్షలు చేసి వారందరికీ ఇండ్లు నిర్మించి ఆ కాలనీకి రావి నారాయణరెడ్డి గారి పేరు పెట్టిన పోరాటయోధుడు నారాయణరావు అని ఆయన గుర్తు చేసుకున్నారు. కేవలం పార్టీ కార్యక్రమాలకి పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాలైన చదువు వెలుగు సారా వ్యతిరేక ఉద్యమం మద్యపాన వ్యతిరేక ఉద్యమాల్ని ముందుండి నడిపించి చిలుకూరుకు ఆంధ్రప్రదేశ్లోనే మొదటి బహుమతి వచ్చే విధంగా కృషి చేసిన ఘనత నారాయణరావుది అని అలాంటి మహనీయుడి సంతాప సభ కార్యక్రమం ఈనెల 21వ తేదీ చిలుకూరులో ఏర్పాటు చేయనైనదని ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్



కె నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూన%శీ%నేని సాంబశివరావు,ఏపీ సిపిఐ కార్యదర్శి రామకృష్ణ స్థానిక మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలునలమాద పద్మావతిరెడ్డి అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులు హాజరవుతున్నారని ఇట్టి సభకు సిపిఐ పార్టీతో పాటు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయవలసిందిగా ధనుంజయ నాయుడు కోరారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ కళమ్మ వాసుపాల్గొన్నారు

# సేఫ్ టచ్ -ఆన్ సేఫ్ టచ్ గురించి బాలికలకు అవగాహన శిక్షణ.





## - బాల సురక్ష వాలంటీర్ వీరవెల్లి శ్రీలత

నేరేడుచర్ల, జులై 19(నిజం చెపుతాం న్యూస్):బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి శనివారం ప్రభుత్వ పాఠశాలలో సేఫ్ టచ్ %ఞ%ఆన్ సేఫ్ టచ్ బాలికల సంరక్షణ వాలంటీర్ వీరవల్లి శ్రీలత విద్యార్థులకు అవగాహన శిక్షణనిర్వహించారు నేటి సమాజంలో బాలికలపై లైంగిక వేధింపులు ఎక్కువగా ఉన్నాయి దాని నుంచి కాపాడుకోవాలంటే ఆడపిల్లలకి సేఫ్ టచ్ అంటే ఆన్ సేఫ్ టచ్ అంటే ఏంటో తెలియాలి, బాలికలపై ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనప్పుడు దానిని ఎలా ఎదుర్కోవాలి మానసికంగా శారీరకంగా ఎలా దృఢంగా ఉండాలి, అంతేకాకుండా ఎవరిని సంప్రదించాలి ప్రతి చోట ఎంత భద్రతాయుతంగా ప్రవర్తించాలి ఎందుకంటే ప్రస్తుతం సమాజంలో 50 శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురి అవుతున్నారు అలాంటి వాటి నుంచి తమను తాము కాపాడుకోవడం కోసం బాలికలకు1098 టోల్ ఫ్రీ నెంబర్ను కూడా చెప్పడం జరిగింది.. మహిళలు సురక్షితంగా ఉంటే దేశం సురక్షితంగా ఉన్నట్లు, ప్రతి రంగంలో మహిళలు ముందుంటారు కానీ ఇలాంటి అడ్డంకులు అన్ని ఎదుర్కొంటూ ముందుకు వెళ్లాలి దానికి కొంత అవగాహన అవసరం ఈ అవగాహన కల్పించడం కోసం ఇంపాక్ట్ ట్రైనర్ బాలసురక్ష వాలంటీర్ వీరవెల్లి శ్రీలత స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న బాలికలకు సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ గురించి అవగాహన తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు ఉపాధ్యాయురాలు సరస్వతి, అశ్రున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనంలో మొక్కల పెంపకంపై అవగాహన

నేరేడుచర్ల, జూలై 19(నిజం చెపుతాం న్యూస్): మున్సిపాలిటీలో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 48వ రోజు శనివారం పట్టణంలోని ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. అనంతరం మున్సిపాలిటీలోని 12వ వార్డులో తడి చెత్త- పొడ్డి చెత్త వేరుచేసే విధానం, ఎరువు తయారీ, డెంగ్యూ, మలేరియాపై, పారిశుధ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అవగాహన కల్పించారు. అనంతరం మురుగు కాల్వలలో పూడిక తీయించి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారు. నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు, వీధి వ్యాపారుల సీఐజి గ్రూపులుగా ఏర్పాటు చేయుటకు మెప్మా.



ఆర్పీలు సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్, వార్డు అధికారులు, ప్రజాప్రతినిధులు, సమభావన సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

# పసునూరు మోడల్ స్కూల్లో డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమం

నాగారం జులై 19.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ లో నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థులకు శనివారం నాడు డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి భవాని ఉమెన్ అండ్ చైల్డ్ డిసేబుల్ అండ్ సీనియర్ సిటిజన్ డిపార్ట్మెంట్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు, డ్రగ్స్ కి అలవాటు పడినవారు అనారోగ్యానికి గురవుతారని చెప్పారు,అదేవిధంగా మీ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ కి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 14446 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ




ముఖ్యంగా యువత డ్రగ్స్ మరియు చెడువసనాలకు గురవుతున్నారు అని విద్యార్థులు డ్రగ్స్ కు మరియు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆన్నారు . డ్రగ్స్ కు బానిస అయిన వారు చదువులో వెనకంజ ఉంటూ మానసిక రుగ్మతలకు గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయండ

హుజూర్ నగర్ జులై 19 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ నియోజకవర్గ మండల ఆర్యవైశ్య ప్రముఖులతో కన్యకా పరమేశ్వరి సత్రం నందు వైశ్య రాజకీయ రణభేరి సన్నాహక సమావేశం జరిగింది. రానున్న రోజులలో రాజకీయంగా వైశ్యులు చైతన్యం కావాలని రాష్ట్రంలో వైశ్యులు వాటా ప్రకారం రావలసిన అన్నిటిని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు నెల మూడో తారీకు ఆదివారం హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక రణభేరి రథసారధి డాక్టర్ కాచం సత్యనారాయణ పిలుపునిచ్చారు. రాజకీయ రణభేరి పోస్టర్న్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు హుజూర్నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు , గెల్లి విద్యాసాగర్,



దాసా నాగేశ్వరావు, గరిణే శ్రీధర్, వెంపటి మధు ,బచ్చు రామారావు, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు , పేరూరి అశోక్ , పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాస్, వీరవెల్లి కొండలు , ఓరుగంటి నరసింహారావు, వరగాని నాగరాజు మేళ్లచెరువు ,నూనె నాగన్న , అనంత రాములు , శేఖరు , శ్రీనివాసు,గోపి చిరంజీవి, శ్రీను, శ్రీకాంత్, దయాకర్ అన్ని గ్రామాలనుండి అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలి

హుజూర్ నగర్ జులై 19 నిజం చెపుతాం న్యూస్ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం యువజన పట్ల తన సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆయన హుజూర్నగర్ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం 25 వ వార్డు యూత్ అధ్యక్షులుగా పిల్లి శివను, 28 వ వార్డు అధ్యక్షులుగా మేకల సైదయ్యను, హుజూర్నగర్ పట్టణ బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా రావినూతల ఇందిరమ్మను, పట్టణ మహిళా విభాగం 8వ వార్డు అధ్యక్షురాలుగా శిరం శెట్టి కళావతిని నియమిస్తూ పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న యువతీ యువకుల భవిష్యత్తు కొరకు ప్రభుత్వాలు ఏ విధానాన్ని ప్రవేశపడుతున్నాయో అర్థం కావడం లేదని ఇటీవల కాలంలో రాజీవ్ యువ వికాసం పేరుతో దరఖాస్తులు సేకరించి మళ్లీ పెండింగ్లో పెట్టి వాటి ఊసే ఎత్తకుండా ఉన్నారని గత ప్రభుత్వం కూడా బీసీ యువతకు స్వయ ఉపాధి ఏర్పాటు చేస్తామని ఇంటర్వ్యూలు నిర్వహించి సుమారు ఐదు లక్షల 50 వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా కాలం వెళ్లబుచ్చుకున్నారని యువతి యువకుల పట్ల ప్రభుత్వాలు చేయాల్సిన పని ఇదేనా అని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వాలు మారిన జెండాలు మారిన యువతకు ఒదిగింది ఏమీ లేదని, అనేక ఒడిదడుగులకు కుటుంబ పరమైన ఆర్థిక ఇబ్బందులు తట్టుకొని చదువు పూర్తి చేసుకున్న యువత నిరుద్యోగులుగా తిరుగుతున్నారని, వారిని దేశ నిర్మాణంలో భాగస్వాగ్యులు చేస్తే భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రహావిగా




నిలుస్తుందని ఆ వైపు పాలకులు ఆలోచన చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐక్యంగా ఆలోచన చేసి యువజన శక్తిని దేశానికి ఉపయోగపడేలా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వారికి సరైన దిశా నిర్దేశం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహా చారి, పట్టణ గౌరవ అధ్యక్షులు కోలపాటి వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం గోపాలపురం లక్కవరం అధ్యక్షులు కాలువ వెంకటేశ్వర్లు, ఓరుగంటి మధు, హుజూర్నగర్ పట్టణ వార్డు అధ్యక్షులు కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, గంజి శివ , ఎస్ కె హనీఫ్, కొత్తూరి బ్రహ్మాచారి,బండి నాగేశ్వరరావు, వేముల అఖిల్, నిమ్మనగోటి శివకుమార్ , సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వార్డు మహిళా అధ్యక్షులు ముత్యం నాగమణి, కంచర్లకుంట్ల లలిత, వెలిశెట్టి కుమారి సురభి వాణి, ముత్యం నాగరాజు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

పాలక వీడు జూలై 19 (నిజం చెపుతాం న్యూస్ ) తేది.17.07.2025 నాడు సాయంత్రం అందాజ 5.30 గంటల సమయం లో పాలకవీడు మండలం కోమటికుంట గ్రామానికి చెందిన రాతికింది చిన్న లింగయ్య తండ్రి గంగయ్య, వయస్సు 51 సం!! కోమటికుంట గ్రామ ఊర చెరువు లో లారీ ట్యూబ్ సహాయము తో వల వేసి చేపలు పట్టు చుండగా సాయంత్రం ఈదురు గాలి తో కూడిన వర్షం రాగా ప్రమాద వశాత్తు ట్యూబ్ నుండి జారి నీటిలో పడి మునిగి చనిపోయినాడు.



మృతుని ఆచూకీ నిమిత్తం పాలకవీడు పోలీస్ వారు, మరియు ఫైర్ సిబ్బంది పడవల సాయం తో మరియు జాలర్ల సాయంతో వెతికించిన ఆచూకీ లభించలేదు. తేది 18.07.2025 నాడు రాత్రి అందాజ 11.30 గంటల సమయం లో మృతుని శవము బయటకు తేలడం తో మృతుని భార్య రాతికింది కామేశ్వరి ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి విచారణ చేయనైనది. మృతుని భార్య, ఒక కొడుకు మరియు కూతురు ఉన్నారు

# రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

నాగారం జులై 19.నిజం చెపుతాం కె.వి పి ఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని శనివారం నాడు నాగారం మండల కేంద్రంలోని నాగారం ఎక్స్ రోడ్లో లా కరపత్రం ఆవిష్కరించిన కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి. కార్యక్రమంలో మల్లేష్, సౌజన్య, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు




# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇప్పుడు సరికొత్త కలెక్షన్సతో.





శేరిలింగంపల్లి, జులై 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో ప్రవేశపెడుతుంది ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుంది.ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి.నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తూ,ఈ షో యొక్క సందేశం ఆభరణంలో ప్రతి కళ ని బలపరుస్తాయి.ఈ ఆర్టిస్ట్రీ షోని ముఖ్య అతిథులు వినియోగదారులు, శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు,వివాహం మరియు పార్టీ సంబరాల కోసం,"ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా"జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్"హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు,"జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి,డివైన్ భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం"స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో 19 జూలై నుండి 27 జూలై, 2025 వరకు నిర్వహించబడుతుంది.ఈ "ఆర్టిస్ట్రీ షో" సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి.బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు,వజ్రాభరణాల వజ్రాల విలువపైహొ30% వరకు తగ్గింపు పొందండి.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హుడ్ బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

# నాగార్జునసాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటి విడుదల చేయాలి

పాలక వీడు జూలై 19 నిజం చెపుతాం న్యూస్సాగర ఎడమ కాలువకు తక్షణమే నీటి విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు శనివారం నాడు ఆయన పాలక వీడు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ముఖ్య నాయకులతో కలసి పాత్రికేయులతో... ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యాంలో సుమారు 562 అడుగుల మేర నీరు ఉన్నదని, నీరు విడుదల చేయాలని రైతులనుంచి ప్రతిపక్షాల నుంచి ప్రజల నుంచి ఎన్ని రకాల ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ మౌనంగా ఉండడం నేరంతో సమానమని ఆయన వ్యాఖ్యానించారు గత వారం రోజులుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పాటు విపరీతమైన ఎండ ఉండడం వల్ల నారుమళ్లు ఎండి పోతున్నాయని రైతుల బాధలను గమనంలో ఉంచుకొని తక్షణమే తాగునీటి అవసరాలకు సాగునీటి అవసరాలకు సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేసి రైతన్న లను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత నెలకొని ఉన్నదని, రైతాజినానికి సరిపడా యూరియాను పిఎసిఎస్ కేంద్రాల్లో నిలువ ఉంచాలని అధిక ధరలకు యూరియా విక్రయించే డీలర్ పై చర్య తీసుకోవాలని




ఇంకా కొంతమంది రైతులు విత్తనాలు చల్లాల్సి ఉన్నందున నాణ్యమైన విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో అందుబాటులో ఉంచి రైతులకు అండగా ఉండాలని ఆయన కోరారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ నాయకులు పరీక్ష భరత్ శివ శీలం రాంబాబు ఉన్నారు

# కొమ్ము బాలరాజ్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బ్యాండ్ మేళం కళాకారులు

హుజూర్ నగర్ జులై 19 నిజం చెపుతాం న్యూస్ తిలక్ నగర్ 15వ వార్డు కి చెందిన కొమ్ము బాలరాజు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయారు మా తోటి బ్యాండ్ మేస్త్రి బాలరాజ్అకాల మరణం మమ్మలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అతని మరణం తీరని లోటు. పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి దశదినకర్మకు హుజుర్ నగర్ నియోజకవర్గ బ్యాండ్ మేళం టీం తరపున వారి కుటుంబాన్ని పరామర్శించి మా వంతుగా వారి కుటుంబానికి బాలరాజు దశ దిన కార్యక్రమానికి ఆర్థిక సహాయం 5000 రూపాయలు మరియు 50కేజీల బియ్యం వారి కి జరిగింది. బ్యాండ్ కళాకారుల టీంరాజా 25కేజీల బియ్యం రంగా 25 కేజీల బియ్యం గురవయ్య శ్రీను.అంజి.కుడితేట్టి నాగార్జున. నర్సింహారావు కనయ్య.వీరభద్రం. నజీర్ రహీం అయ్యప్ప. శ్రవణ్ శంబయ



గంటెల సుజనా ఆశ వర్కర్,ఏసుఈ కార్యక్రమంలో దగ్గుపాటి బాబురావు కోలపూడి యోహాను కోలపూడి డేవిడ్, కమల, కొమ్ము మధు, మౌనిక, అఖిల్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జులై 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి బస్తీలలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా డ్రైనేజీ లైన్ల ఏర్పాటుతోపాటు కొత్తగా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ దీపాలు, 3 ఫేస్ కరెంట్ సమస్యలను వివరించారు, వెంటనే స్పందించిన కార్పొరేటర్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పాశం రాజు యాదావ్, రాజు, యాదయ్య, కృష్ణ,




అజీమ్, సురేష్, ముబీన్, వినోద్, వినయ్, అజామ్, అజ్జు, సాయి, రాజు, చైతన్య, చిన్నబాబు, టీం అబోడ్ అపార్ట్మెంట్ కమిటీ మెంబర్స్, ఎస్ జి టవర్స్ కమిటీ మెంబర్స్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక విజ్ఞానాని పెంపొందించుకోవాలి

## - మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

హుజూర్ నగర్ జులై 19 నిజం చెపుతాం న్యూస్ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని నాసా స్పేస్ కాంటెస్ట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావుతో కలిసి శనివారం అభినందించి మాట్లాడారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పట్ల మక్కువ పెంచుకొని ఫిజిక్స్ లో ప్రాజెక్ట్ చేసి జాతీయస్థాయిలో రెండో స్థానంలో నిలవడం అభినందనీయమని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులు సిరిమహేశ్వరి, మోక్షిత, యశ్వంత్, మనోజ్ సాయి, నిఖిలేష్ గౌడ్ లను జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను మెడల్స్ ను అందజేశారు. అదేవిధంగా నాసా స్పేస్ కాంటెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులను మెడల్స్ తో అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా రాణించాలని కొత్త విషయాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలియజేశారు. అనంతరం స్పాట్ లివింగ్ కార్పొరేషన్ భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో మొక్కలు




నాటారు. మొక్కలను నాటి మొక్కల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంజనీరింగ్ రాజశేఖర్, ఉపాధ్యాయులు ప్రియాంక, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్వాన్ టౌన్ ప్లానింగ్ ఎసిపిగా బాలా నందన్ స్వామి భాద్యతలు.

గండిపేట్, జూలై 20 (నిజం చెపుతాం): జీహెచ్ఎంసి ఖైరతాబాద్ జోన్ ట్రాఫిక్, రోడ్ వైండింగ్ తో పాటు కులీ కుతుబ్ షా డెవలఫ్ మెంట్ అధారిటీ లోను ట్రాఫిక్ విధులు నిర్వహించిన బాలా నందన్ స్వామి ఇటీవల జరిగిన బదిలీలలో కార్వాన్ ఏసిపి గా బదిలీపై వచ్చారు. కార్వాన్ టౌన్ ప్లానింగ్



అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా భాద్యతలు స్వీకరించిన స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలపై సీరియస్ గా వర్క్ చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఎసిపి గా బాధ్యతలు చేపట్టిన స్వామిని సెక్షన్ ఆఫీసర్ లు ప్రభావతి, ప్రకాష్ తోపాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సొసైటీ పేరిట నమ్మించి మోసం చేసి రూ.50, కోట్ల టోకరా.

### - వ్యూహాత్మకంగా 60, మందిని మోసగించిన వైనం..




శేరిలింగంపల్లి, జులై 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఆదర్శ్ వీకర్ సెక్షన్ సొసైటీ నిర్వాహకులపై సి.సి.ఎస్. లో కేసు నమోదు. భూమి ఉందని నమ్మించి మోసం చేసి రూ 50 కోట్ల రూపాయలకు టోకరా వేసిన మాయగాడు మహా మోసం చేసినట్లు బాధితులు తెలిపారు. ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయిస్తామ ని రూ.50, కోట్ల మేర డిపాజిట్లు సేకరించిన వ్యవహారం లో ఆదర్శ్ వీకర్ సెక్షన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఓరుగంటి దుర్గా, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సుబ్బారావు దంపతుల లపై హైదరాబాద్ సి.సి.ఎస్. లో కేసు నమోదై నమోదైనట్లు బాధితులు తెలిపారు. బాధితుల కథనం ప్రకారం బంజారాహిల్స్ కు చెందిన ఓ వ్యక్తి అమెరికా లోని టెక్సాస్లో ఉంటు న్నారు. 2021, ఏప్రిల్ లో తెలిసిన వ్యక్తి ద్వారా గృహనిర్మాణ ప్రాజెక్టు కోసం ఓరుగంటి దుర్గా, ఓరుగంటి సుబ్బారావు ను జూబ్లీహిల్స్ లోని కార్యాలయంలో కలిశారు. తమ సొసైటీ అనేక అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతోందని, సొసైటీ సభ్యుడిగా చేరితే గచ్చిబౌలిలోని సర్వే నంబరు 37, 40,లోని భూమిలో 500, చద రపు గజాల స్థలం పొందేందుకు అర్హులవుతారని తెలిపారు. సభ్యత్వం కోసం డిపాజిట్ కింద రూ.కోటి కట్టాలని అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సూచించారు. నమ్మిన ప్రవాసుడు డబ్బు కట్టే శాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు దాదాపు 60, మందిని చేర్పించారు. ఆ తర్వాత మరికొందరు చేరేందుకు ప్రయత్నించినా సొసైటీ సభ్యత్వం ముగిసిందని.. దానికి అనుబంధంగా ఉన్న మొబైల్ వెల్ఫేర్ సొసైటీలో చేరాలని చెప్పారు. కొన్నిరోజుల తర్వాత భూమి రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పి, కోర్టు వివాదాల్లో ఉన్నందున ఆలస్యం జరుగుతోందని నమ్మించారు. బాధితులు 60, మందిఇలా 2021, నుంచి 2023, వరకూ భూమి రిజిస్ట్రేషన్, అభివృద్ధి, కోర్టు ఛార్జీల పేరుతో ఆదర్శ్, మొబైల్ సొసైటీ నిర్వాహకులు ప్రవాస భారతీయు డినుంచి మొత్తం రూ.6.46, కోట్లు వసూలు చేశారు. గడువు దాటినా రిజిస్ట్రేషన్ చేయకపో వడంతో డబ్బు వెనక్కివ్వాలని డిమాండ్ చేశాడు. 2024, జనవరి లో రూ.8, కోట్లకు సంబంధించి 2, చెక్కులను ప్రవాసుడికి ఇవ్వగా అవి చెక్కులు బౌన్స్ అయ్యాయి. అనుమానమొచ్చి ఆరా తీయగా మొబైల్ వెల్ఫేర్ సొసైటీకి ఎక్కడా భూమిలేనట్లు తేలిందని. ఆదర్శ్ సొసైటీతో దానికి సంబంధం లేదని, ఓరుగంటి సుబ్బారావు, మొబైల్ వెల్ఫేర్ సొసైటీపై అనేక కేసులున్నట్లు తెలుసు కున్నాడు. మొత్తం 60, మందిని మోసగించి దాదాపు రూ.50, కోట్ల వరకూ వసూలు చేసినట్లు తెలుసుకున్న బాధితుడు హైదరాబాద్ సి.సి.ఎస్. పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# విశ్రాంత ఆర్టిసి ఉద్యోగి శ్రీ తుమ్మల ధర్మరాజు కు ఆల్ పెన్షనర్స్ చే ఘన సన్మానం

భద్రాచలం జులై 19(నిజం చూపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ది.19.07.2025 శనివారం భద్రాచలం ఆర్టీసీ.డిపోలో 35 సంవత్సరాలుగా బస్సు డ్రైవర్ గా ఏడీసీ కంట్రోలర్ గాపని చేసిన తుమ్మల ధర్మరాజు గత నెలలో పదవీ విరమణజరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో వారికి సంఘ జిల్లా బాధ్యులు ఎంవీఎస్ నారాయణ, ముత్తయ్య, మురళీకృష్ణ, పెద్ద సాయిబాబు, మరియు సంఘం అడ్వైజరు మాదిరెడ్డి రామ్మోహనరావు అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కోశాధికారి డి కృష్ణమూర్తి ధర్మరాజు కి శాలువలతో పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ధర్మరాజు సంఘ సభ్యత్వాన్ని తీసుకొని సంఘం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఎస్ ఎస్ నారాయణ మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. సంఘ అడ్వైజర్ మాదిరెడ్డి రామ్మోహనరావు మాట్లాడుతూ ధర్మరాజు అందరితో కలిసి మెలిసి ఉంటూ తన విధి నిర్వహణలో ఏ లోపము రాకుండా వారు పదవీ విరమణ చేసిన సందర్భంగా వారి సేవలను కొనియాడారు.అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు




మాట్లాడుతూ ధర్మరాజు ఉద్యోగానికి మాత్రమే విరమణ తప్ప విశ్రాంత ఉద్యోగులకు మీ సేవలు అవసరమని మిగిలిన మీ జీవితాన్ని విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై పోరాటాలలో కలిసి పని చేయాలని కోరారు. అనంతరం స్వీట్స్ మరియు మిక్చర్ తదితరాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, పంపన సత్యనారాయణ, ఉప కోశాధికారి నాళం సత్యనారాయణ, ఎం రాం బ్రహ్మాచారి, బి,రాంబాబు. చుక్కా రాంబాబు, గాలి రామ్మోహనరావు, సీత్య నాయక్, ఐ వి సత్యనారాయణ, వీరభద్రరావు, టి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందరమ్మ లబ్ధిదారులకు,ప్రభుత్వం గుడ్ న్యూస్

పాలేరు, జూలై 19 ( నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఇందిరమ్మ ఇళ్లలబ్ధిదారులకు మేలు చేసేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇళ్ల నిర్మాణం చేపట్టుతున్న ప్రజలకు ముడి సరుకుల ఖర్చు భారంగా మారుతున్న నేపథ్యంల,ధరలనియంత్రణకు ప్రభుత్వం చర్యలుతీసుకుంది ముఖ్యంగా సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిపై అధిక డిమాండ్ ఉండటంతో వాటి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని అదుపులోకి తేవాలనే ఉ ద్దేశంతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.ధరల నియంత్రణకు కమిటీ ఏర్పాటు.ఈ కమిటీకి రాష్ట్రస్థాయిలో చీఫ్ సెక్రటరీ (సీస్) చైర్మన్గా నియమించబడగా,జిల్లా స్థాయిలో కలెక్టర్లను ఛైర్మన్లుగా నియమించారు.కమిటీ బాధ్యతగా సిమెంట్, స్టీల్ ధరలపై పరిశీలన చేసి ఒక నిర్ణీత ధరను నిర్ణయిస్తుంది. ఆ ధరలకే లబ్ధిదారులకు ముడి సరుకులు అందేలా చర్యలు తీసుకోనున్నారు. ఇది ప్రజలపై ఆర్థికభారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషించనుంది.ఇసుక ఉ చితం, నిర్మాణం వేగవంతం,ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది.దీనివల్ల ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకునే



అవకాశం కలుగుతోంది.ఇప్పుడు సిమెంట్,స్టీల్ ధరల నియంత్రణతో పాటు ఇసుక ఉచిత పంపిణీ కూడా కలిస్తే,లబ్ధిదారులకు భారీగా ప్రయోజనంచేకూరనుంది.ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో మరింత వేగం రావడంతోపాటు,సామాన్యులకు సొంతింటి కల నెరవేరే అవకాశం కనిపిస్తోంది.

# గోదావరి మంచినీళ్లు అందించాలి..

### - కల్వర్టు నిర్మాణంలో పగిలిన మిషన్ భగీరథ పైపులైన్ కు వెంటనే మరమ్మత్తులు చేయాలి.. సిపిఎం డిమాండ్...

భద్రాచలం జులై 19 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రాజుపేట, ఎమ్మెల్యే కాలనీ,భూదేవి నగర్ కాలనీ, ట్రైబల్ ఎంప్లాయిస్ కాలనీ లకు గత నాలుగు రోజులుగా గోదావరి మంచినీళ్లు సరఫరా ఆగిపోయిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే గోదావరి నీరు అందించాలని కోరుతూ గ్రామపంచాయతీ అధికారులకు సిపిఎం స్థానిక ఏరియా కమిటీ వినతిపత్రం అందించడం జరిగింది. సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ చర్ల రోడ్డులో గ్రామపంచాయతీ అధికారులు నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణం సందర్భంగా మిషన్ భగీరథ మెయిన్ పైపులైను పగిలిపోవడంతో గత నాలుగు రోజులుగా రాజుపేట పరిసర ప్రాంత 4 కాలనీలకు గోదావరి మంచినీరు సరఫరా ఆగిపోయిందని తక్షణమే పగిలిపోయిన మిషన్ భగీరథ పైపులైనుకు మరమ్మత్తులు చేసి గోదావరి మంచినీరు అందించాలని అధికారులను కోరారు. ఇట్టి విషయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులను అడగగా గ్రామపంచాయతీ వారు మెటీరియల్ అందిస్తే తక్షణమే మరమ్మతులు చేపడతామని తెలిపారని అందుకోసం వెంటనే



గ్రామపంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పగిలిన పైపుకు మరమ్మత్తులు చేసి మంచినీరు అందించాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శి జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# గాయపడ్డ బాధితులను పరామర్శించిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు, జూలై 19 ( నిజం చెపుతాం న్యూస్ పాలేరు నియోజకవర్గ పరిధిలో గల కూసుమంచి లో నిన్న జరిగిన స్త్రీ శక్తి కార్యక్రమానికి వెళ్లివస్తూ గట్టు సింగారం వద్ద ప్రమాదవశాతు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులను కిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.7 కుటుంబాలకు ఆర్థిక సహాయం,ఎంత ఖర్చయినా వైద్యం, మందులు ఉచితంగా ఇవ్వాలని వైద్య సిబ్బందికి ఆదేశం. నేలకొండపల్లి మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన పెండ్ర కోటమ్మ, కొమ్మినేని శ్రీదేవి, కుంచె వీరమ్మగు, గుడెల్లి మహాలక్ష్మి, గుడెల్లి పూలమ్మ, పెండ్ర పార్వతీ, మంగమ్మ, నేలకొండపల్లి ఏపీఎం శ్రీనివాసరావు సీసీ సురేఖ, మండల సమైక్య ఓబి మరియు మండల సమైక్య సిబ్బంది కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొడాలి గోవిందరావు, ఉమ్మినేని కృష్ణయ్య, నేలకొండపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పవతి, జిల్లా కాంగ్రెస్ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, కొమ్మినేని విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.



# అంగనవాడి విద్యార్థులకు పలకల వితరణ...

భద్రాచలం జులై 19 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని ఏఎంసీ కాలనీ అంగనవాడి కేంద్రంలోని చిన్నారులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు అందించారు. ఈ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల కోసం అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా పట్టణంలోనే అంగనవాడి కేంద్రాలలో చిన్నారులకు పలకల తో పాటు మిఠాయిలు ఆట వస్తువులు అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలను సైతం సందర్శించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కోసం అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయంతో పాటు



వృద్ధాప్యంలో ఉన్న మహిళలకు నిత్యవసర వస్తువులను అందించే కార్యక్రమాలుకొనసాగుతున్నాయని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాల బోనాల సంబరాలను ఎంతో ఘనంగా

భద్రాచలం జులాయి 19(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:త్రివేణి పాఠశాల భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర విశిష్టత ఉట్టిపడేలా సాంప్రదాయ బోనాల సంబరాలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిరుపమ మాట్లాడుతూ భద్రాచల పట్టణ ప్రజలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు ఆషాడమాస బోనాలు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ బోనాల పండుగ విశిష్టతను తెలియజేయడానికి కొంతమంది విద్యార్థిని విద్యార్థులకు అమ్మవారు మరియు పోతురాజు వేషధారణలో అలంకరించి మరియు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి వివిధ రకాల పండ్లు కూరగాయలతో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించి బోనాల సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పండ్లు కూరగాయల యొక్క ఆవశ్యకతను




తెలియజేస్తూ అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ కాలం మారుతున్న సందర్భంలో వచ్చే వివిధ రకాల అనారోగ్యాల నుండి వారిని వారు రక్షించుకోవడానికి ఎటువంటి సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలో, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించి విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆ అమ్మవారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల దేవి, అకాడమిక్ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్, సురేష్ ,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన..

### - ప్రత్యేక స్టాల్ ద్వారా విక్రయాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూలై 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీలోని మెప్మా, ఆధ్వర్యంలో స్వయంశక్తి సంఘాలు తయారుచేసిన విక్ర యిస్తున్న ఉత్పత్తులు పలువురి ని ఆకట్టుకుంటున్నాయి. శనివా రం పట్టణంలోని పూల మార్కెట్ చౌరస్తాలో స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి పలురకా ల చేతి ఉత్పత్తులను ప్రదర్శించి అమ్ముతున్నారు. స్టాల్ లో ప్రత్యే క ఆకర్షణలు పలురకాల ఉత్ప త్తులైన, జూట్ బ్యాగ్స్, మేదరి వస్తువులు, చేనేత వస్త్రా లు, హెర్బల్ ఆయిల్స్, సబ్బులు, వివి ధ రకాల పచ్చళ్ళు, సమోసా లు, అల్లికలు, లిప్రాన్ వర్క్ తో తయారు చేసిన మెమెంటోలు,వంటి పలురకాల ఉత్పత్తులు ఈ ఈ స్టాల్ లో అందుబాటులో ఉన్నాయి. పలు ఉత్పత్తులు ఇక్కడ ఆకర్షణగా నిలుస్తున్నా యి.మండలంలోని పలుస్వయం సహాయక సంఘాల



మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఇక్కడ విక్రయించడంతో పాటు చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఆహార పదార్థాలు, మార్కెట్ రేటు కంటే ఇక్కడ తక్కువ ధరలకు అమ్ముతున్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మగవారిపై ఆర్థిక భారం

### - బీజేవైఎం మండల అధ్యక్షుడు - ముడుగు ప్రవీణ్

జన్నారం,జులై 19,(నిజం చెపుతాం న్యూస్) మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతోమగవారిపై ఆర్థిక భారంపెరిగిందని బీజేవైఎం జన్నారం మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ అన్నారు. మండల



కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు.గతంలో మంచిర్యాల్ నుంచి జన్నారం వరకు రూ.80 ఉన్న టికెట్ ధరను రూ.100 కి పెంచారని అన్నారు. దీంతో ప్రతిరోజు ప్రయాణించే పురుషులపై అదనపు ఆర్థిక భారం పెరుగుతుందని పేర్కొన్నారు.

# భూక్య జాన్సన్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

జన్నారం,జులై 19,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జంగం సంతోష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలో యువతీ, యువకులకు 1000 పైగా ప్రైవేటు ఉద్యోగాలు కల్పించిన వీరుడు భూక్య జాన్సన్ నాయక్ అని అన్నారు. ఇప్పటి వరకు ఖానాపూర్ నియోజకవర్గ చరిత్రలో ఏ నాయకుడు చేయలేని పని, జాన్సన్ నాయక్ తన నియోజకవర్గం లో యువతకి ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించారు అని వారు అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో గొప్ప నాయకున్నీ,ముందుచూపు గల నాయకున్నీ,తన నియోజకవర్గ ప్రజలకు సేవా చేయాలని సంకల్పం గల నాయకున్నీ చూస్తున్నాము అని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశ్ రావు, జక్కుల




శ్రీను, పెద్దోళ్ల శంకర్, దేవేందర్, బుచ్చన్న, రాజేశం, అంజి, గోవి, ఇమ్రాన్, ఉదయ్, కిరణ్, రవి, సత్తాన్న, మధు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రానికి ఆర్థిక సాయం అందజేత

మునుగోడు జులై 19 (నిజం న్యూస్): మునుగోడు మండలం కోరటికల్ గ్రామంలోని అంగన్వాడి (3) కేంద్రమునకు సహకరించిన దాత మందుల బీరప్ప మా కేంద్రానికి బీరువా మరియు కుక్కర్ పంపిణీ చేయనైనది. వారికి మా అంగన్వాడి కేంద్రం (3)తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము...



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు

మునుగోడు,జులై 19 (నిజం న్యూస్): ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఇంటివద్ద మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సైదులు అన్నారు. శనివారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్ని పాఠశాలలు, ప్రభు త్వ కార్యాలయాలు, స్థలాల్లో మొక్కలు నాటాలని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయ సురేష్ ,బోయ శ్రీను, నందిపాటి జలంధర్ ఉన్నారు...

# గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సందర్శన

ఇచ్చోడ జులై 19,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలోని శనివారం ఇచ్చోడ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పేరుమండ్ల నారాయణ మరియు ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో అపారమైన అనుభవజ్ఞులైన లెక్చరర్స్ ఉన్నారని, కళాశాలకు ప్రశాంతమైన వాతావరణము ఉందని, స్కాలర్షిప్ సౌకర్యం అలాగే ఎన్ఎస్ఎస్ యూనిట్ కూడా ఉందని ఢీట్ డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ద్వారా ఉపాధి కల్పిస్తున్నారని తెలియజేశారు. ఈ కళాశాలలో బి ఏ, బి కం (కంప్యూటర్ అప్లికేషన్స్) డీఎస్సీ లైఫ్ సైన్సెస్ ఎంపీసీ, జెడ్ పి ఎస్ , కోర్సులు ఉన్నందున బోథ్ నియోజకవర్గంలోని అన్ని మండలాల విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడానికి మరొకసారి ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఫోర్త్ ఫేస్ ఉన్నందున సదుర గ్రామ విద్యార్థిని విద్యార్థులకు సదా అవకాశం కలిగినందుకు ప్రభుత్వ డిగ్రీ



కళాశాలలో అడ్మిషన్స్ అధిక సంఖ్యలో ఉంది విద్యార్థులు వినియోగించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సలహా సభ్యులు అబ్దుల్ గఫార్, మన కంటి ఆశన్న, పిల్లి నరేష్, పెరమండస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్టర్ బెడ్ ప్లాంట్ ను సందర్శించిన,వైద్య విద్యార్థులు

రామగుండం జూలై 19, (నిజం న్యూస్) తేదీ:19 జూలై 2025 నాడు,రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 2022 బ్యాచ్ 3వ సం.వైద్య విద్యార్థులు 50 మంది వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆదేశానుసారము కమ్యూనిటి మెడిసిన్ డిపార్టమెంట్ హెచ్ ఓ డి డా.శ్రీదేవి ఆధ్వర్యాన,ప్రాక్టికల్ ఫీల్డ్ విసిట్ లో బాగంగా..ముర్మూర్ నందు గల నీటి శుద్ధీకరణ విభాగాన్ని(వాటర్ ఫిల్టర్ బెడ్స్)ను సందర్శించడం జరిగింది.మిషన్ భగీరథ ఈ ఈ పూర్ణచందర్,డి.ఇ కిరన్ కుమార్ లు వైద్య విద్యార్థులకు,నీటి శుద్ధీకరణ విధానాన్ని విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో..సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు డా.కావ్య రాసన్,డా.అఖిల్,జి ఆర్.1 ఎం ఎస్ డబ్ల్యూ పి.రవీందర్ మరియు



ఆరోగ్య పర్యవేక్షకులు టి.నాగరాజు మరియు వైద్య విద్యార్థు

# ఆదివాసుల హక్కులకోసం ఈనెల21న ఇచ్చోడ బందు

ఇచ్చోడ జులై 19,(నిజం చెపుతాం న్యూస్ టుడే) జీవో నెంబర్ 49 రద్దు కోసం ఇచ్చోడ మండలంలోని వార్తక, వాణిజ్య సముదాయాలు, దుకాణాల స్వచ్ఛందంగా బంధు పాటించాలని ఆదివాసి బిర్డ్ గొండ్ తోటి పీవిటిజి జిల్లా సంఘం అధ్యక్షులు నైతం శేఖర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి హక్కుల, చట్టాలను అల్లంపించి వ్యతిరేకంగా జారీ చేసిన జీవో నెంబర్ 49 ను ఈ జీవో వలన మా వనజీవన హక్కులు, సాంప్రదాయ జీవన విధానాలు, భూమి హక్కులు మరియు పూర్వీకుల అక్రమిత అడవులపై మాకు ఉన్న హక్కులు ప్రమాదంలో పడుతున్నయి. ఈ జీవో ఆదివాసి హక్కులకు విరుద్ధంగా ఉన్నందున, మేము దీన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. దీనికి నిరాశనంగా మేము శాంతియుతంగా సోమవారం రోజు చేస్తున్న ఒక న్యాయమైన పోరాటం కాబట్టి అందరూ ఈ బందుకు సహకరించాల్సిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఆదివాసి భీర్డ్ గుండు తోటి



సంఘం జిల్లా అధ్యక్షుడు నైతం శేఖర్, రామ్ సెంట్రల్ సలహాదారుడు కథులే విట్టల్, ఆదివాసి బర్ద్ గోండు తోటి సంఘం రాష్ట్ర కార్యదర్శి చాటి పవన్ కుమార్, చెడుమకి సురేందర్, మడవి గంగాధర్, ఎడ్మ గంగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# గుంచి దారుల జీవనోపాధి కాపాడండి





## - ముత్యాలమ్మ గుడి జంక్షన్ ఏర్పాటుపై పునరాలోచించండి
## - సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి

మహబూబాబాద్, జులై,19,టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కొరివిరోడ్ బంధం చెరువు దగ్గర గత 30 ఏళ్లుగా గుంచిలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులకు మున్సిపాలిటీ సిబ్బంది నోటీసులు ఇచ్చి హుటాహుటిన ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వగా నేడు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో గుంఛీదారులు మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ గారికి కలిసి సమస్యను వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత 30 ఇరవై ఏళ్లుగా గుంజీలు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు వారి జీవనోపాధిని కాపాడాలని కమిషనర్ గారిని కోరడం జరిగింది ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా తమ యొక్క జీవనాన్ని కొనసాగిస్తున్నారని చిన్న బతుకుల మీద దెబ్బకొట్టొద్దని ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారి కుటుంబాలను రోడ్డుమీద పడేయొద్దని కమిషనర్ గారికి విన్నవించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . స్పందించిన కమిషనర్ సమస్యను తెలుసుకొని చిరు వ్యాపారస్తులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందిముత్యాలమ్మ తల్లి గుడి సెంటర్ వద్ద జంక్షన్ పై పునరాలోచించాలని కమిషనర్ గారిని కోరారు ఆ ప్రాంతంలో నిత్యం కార్యక్రమాలు జరుగుతుంటాయని జిల్లా కోర్టు సమయాదాయం మరియు అంబేద్కర్ విగ్రహం మరియు తెలంగాణ అమరవీరుల స్తూపం ముత్యాలమ్మ తల్లి గుడి ఉన్నందున ఆ ప్రాంతంలో నిత్యం కార్యక్రమాలు జరుగుతుంటాయని వేలాదిమంది ఆ ప్రాంతం నుండే రాకపోకలు కొనసాగిస్తున్న వేళ ఆ ప్రాంతంలో జంక్షన్ పై పునరాలోచించి, యధావిధిగా కొనసాగించాలని కమిషనర్ గారిని బి అజయ్ సారధి రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేశపల్లి నవీన్, కోటి సురేష్ రవి సర్వేష్ గోపాల్ సైదులు వెంకన్న రఘు ఫక్రుద్దీన్ సుమన్ రవి వీరభద్రం మహేష్ ఉపేందర్ నవీన్ నాగరాజు రామకృష్ణ రాంబాయి సుమన్ ప్రభాకర్ గోపి వంగూరి నాగేంద్రబాబు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

జన్నారం,జులై 19,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పిల్లలు పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నుత్యలతో పిల్లలు అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ ఆషాడ మాసం సమయంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. పండుగ సందర్భంగా మొదటి మరియు చివరి రోజున ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగను దేవతకు ఒక ప్రతిరూపంగా భావిస్తారు. బోనం వండి అమ్మవారికి నైవేద్యం పెడతారు. ఇంట్లోని మహిళలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం కలిపి వండిన బియ్యాన్ని వండుతారు, దీనిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తలపై మోసుకుని దేవాలయాలలో అమ్మ దేవతకు గాజులు మరియు చీరతో సహా బోనం నైవేద్యం పెడతారు. బోనాలు అంటే కాళిని మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, డొక్కలమ్మ, పెదమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, మారెమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో పూజించడం. అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.





# లారీ కుటుంబ సభ్యులకు అండగా నేను ఉన్నాను..

రామగుండం జూలై 19, (నిజం న్యూస్) ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలు అర్హులైన లారీ కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయిలో అందిస్తాను అని ఎమ్మెల్యే అన్నారు. లారీ కుటుంబ సభ్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి,సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాను. మీ ప్రతి సమస్యల పైన గతంలో పోరాటం చేశాను. మీరందరూ అండగా ఉండి నన్ను గెలిపించినందుకు ధన్యవాదాలు. లారీ కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కారం చేయడం నా బాధ్యత అన్నారు. రామగుండం లారీ అసోసియేషన్ కార్యాలయంలో..ఎమ్మెల్యే లారీ యజమానుల సంక్షేమ సంఘ సభ్యులతో,భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు లారీ యజమానుల సమస్యలను సమీక్షించి,వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లారీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ అందుతున్న సంక్షేమ ఫలితాలు తమకూ అందాలని,ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అదనంగా,టెండర్ లారీ వ్యవహారాల్లో స్థానిక లారీ యజమానులకు ప్రాధాన్యం ఇవ్వాలని,ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థలో అధికారులు తో చర్చించి,తమకు మద్దతు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఆర్ ఎఫ్ సి ఎల్ యజ



మాన్యంతో మాట్లాడి,అవసరమైతే మీ అందరి సమస్య పరిష్కారం కోసం పోరాటం చేసి తీరుతా. మీ సమస్యను పరిష్కారం చేస్తా అన్నారు. అంతేకాక,హెచ్ కె ఆర్ సమస్యల పరిష్కారానికి గతంలో ఎమ్మెల్యే చేసిన కృషికి,వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశం సంతృప్తికరంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో..లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గారు సంబంధిత లారీ అసోసియేషన్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులున్నారు.

# డిండి మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యములో తహసీల్దార్ గార్కి సన్మానం

డిండి జులై 19, నిజంచెపుతాం : డిండి మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన హన్మంతు శ్రీనివాస్ గౌడ్ గారికి నేడు గుండ్లపల్లి మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యములో తహసీల్దార్ గారికి శాలువాతో సన్మానించడము జరిగినదని ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల అధ్యక్షులు బి శ్రీను, బి వెంకటయ్య, ఎదుర్ల ఆనంద్, మూడవత్ రవి, కే శ్రీను, ఎలిజబెత్ రాణి, ఎం.జగన్, ఆర్ జగన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు



# జూలై 24 జాబ్ మేళా నిర్వహణ...

**- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

రామగుండం జూలై 19, (నిజం న్యూస్)జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు పెద్దపల్లి జిల్లా నందు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 24న గురువారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెం.225 పైన నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్ సంస్థలో (67) పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి పోస్టుల పేరు. సేల్స్ ఎగ్జిక్యూటివ్(60) అండ్ ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ (04),హెచ్ ఆర్ మేనేజర్స్ (02) అండ్ ఆఫీస్ బాయ్ (01)లు ఖాళీలు ఉన్నాయని ఇట్టి పోస్టులకు విద్యా అర్హత ఎస్ ఎస్ సి,ఇంటర్, డిప్లమా,ఎనీ డిగ్రీ అండ్ బి ఎ మరియు ఆపై చదివిన వారు అర్హులని,వీరి వయస్సు 18 సంవత్సరాల నుంచి,45 సంవత్సరాలు ఉండాలని తెలిపారు.ఇట్టి పోస్టులకు యువతీ,యువకులకు అర్హత కలదు.ఆసక్తి ఉన్నవారు జూలై 24న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెం.225 పైన గల జిల్లా ఉపాధి కార్యాలయం,వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 9391420932, 8985336947, 8121262441నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# తీవ్ర అసంతృప్తిలో తెలంగాణ రాష్ట్ర డిగ్రీ అతిథి ఆధ్యాపకులు



ఏటూరునాగారం(ములుగు) జులై19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర డిగ్రీ కళాశాలలోఅతిథిఅధ్యాపకులుగా పనిచేస్తున్నటువంటి 1940 అతిథి అ ద ్ా య ప ్ క ు ల క ్ ు ఈసంవత్సరంకంటిన్యూషన్(పాత వారి కొనసాగింపు) ఆర్డర్ కాకుండా సీసీఈ ద్వారా నిన్న రాత్రి జారీ చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర డిగ్రీ అతిథి అధ్యాపకుల తాత్కాలిక నియామక నోటిఫికేషన్ రావడంతో వీరు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు.గత ప్రభుత్వమే అతిథి అధ్యాపక నియామకంలో ఆలస్యం చేసి యూనివర్సిటీ క్యాలెండర్ ప్రకారం సెమిస్టర్ కు 90 రోజులు బోధించాల్సిన పని దినాలలో సగం రోజులు మాత్రమేఅతిథిఅధ్యాపకులను నియమించుకొని వారి చేత వెట్టి చాకిరీ చేయించుకొని తిరిగి ఆ విద్యా సంవత్సరం ముగియకుండానేయూనివర్సిటీ ఆల్మానాక్ పేరుతో చివరి పని దినం రోజు వీరిని తొలగించడం చేసింది. ప్రజా ప్రభుత్వం అనే పేరుతో అధికారాన్ని చేపట్టిన ఈ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో అతిథి అధ్యాపకులకు గౌరవ వేతనం కింద సుమారు 50 వేల రూపాయలు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వము మాదిరిగానే నోటిఫికేషన్ ఇచ్చి అదే పాత వేతనాన్ని ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ద్వారా జారీ చేయించింది. కావున ఈ సంవత్సరం కూడా ఆ 50 వేల వేతనం కూడా రానట్లే, పోనీగత పదేండ్ల నుండి అతిథిదేపకులుగా పనిచేస్తున్నటువంటి వీరిని మానవతా దృక్పథంతో తిరిగి విధుల్లోకి తీసుకుంటారనీ వివిధ సందర్భాలలో మంత్రులకు, ఎంఎల్ఏ లకు, ఇతర ప్రజాప్రతినిధులకు సెక్రటేరియట్ కు వెళ్లి ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా కూడా కనికరం లేకుండా పాత పద్ధతిలోనే నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. కాబట్టి రానున్న రోజుల్లో కచ్చితంగా మా సత్తా ఏంటో చూపిస్తామని అతిథి అధ్యాపకులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఈ నోటిఫికేషన్ పై పునరాలోచించి గతసంవత్సరంపనిచేసినటువంటి అతిథి అధ్యాపకులకు న్యాయం చేయాలని ములుగు జిల్లా అతిథి అధ్యాపక సంఘం నాయకులు తేజావత్ శ్రీను ఎండీ. మౌలానా, రమేష్ మున్నితెలిపారు.

# వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం ఎం జె పి తొర్రూర్ ఆకస్మికంగా తనిఖీ.







**- మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**

తొర్రూరు జూలై19( నిజం చెప్పుతాం) తొర్రూర్ పరిధిలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహం చర్లపాలెం హాస్టల్ ని మహాత్మ జ్యోతిరావు పూలే తొర్రూర్ స్కూల్ . మరియు 14 వ వార్డులోని బాయ్స్ హాస్టల్ మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ అందుబాటులోకి అక్కడున్న స్కావెంజర్స్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున వార్డెన్ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా ఉంచుకోవాలని సూచించారు ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఎం జె పి స్కూల్ తొర్రూరు పలు రిజిస్టర్లు తనిఖీ చేసి పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించారు టాయిలెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక చేయూత..



ఏటూరునాగారం(ములుగు) జులై19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు పట్టణంలో నివసిస్తున్న లంబాడ కుటుంబ సభ్యులందరూ తమ వంతు సహాయంగా శనివారం రోజున కీ.శే.భూక్య సునీల్ కుమార్ ఈనెల జూన్ 4వ తారీఖునాడుపరమపదించారు వారి యొక్క కుటుంబానికి ఎంత కొంత మేరకు మానవ దృక్పథంతో ఆర్థిక సహాయం చేయాలనే సంకల్పంతో ములుగు పట్టణంలో నివసిస్తున్న లంబాడ కుటుంబ సభ్యులు వారి యొక్క కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో 29105/ (ఇరవై తొమ్మిది వేల ఒక వంద ఐదు రూపాయలు) ఇచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పిల్లలు కష్టపడి చదివి చనిపోయిన వారి తండ్రి యొక్క ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో స్థిరపడాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు భరోసనిస్తూ లంబాడ కుటుంబ సభ్యుల యొక్క సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడ కుటుంబ సభ్యులు భానోత్ దేవ్ సింగ్,జరుపుల బాలు,పోరిక సర్వణ్ కుమార్,పోరిక జయరాం,మూడ్ కసన్ సింగ్,అజ్మీరా రాజు నాయక్,పాడ్య రవి,పోరిక రాజ్ కుమార్,కుమార్ పాడ్య మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల ఆనందం

**- నిరుపేదలకు సంతోషం**

కొత్తగూడ రిపోర్టర్ జులై 19(నిజం న్యూస్) సొంత ఇల్లు లేక నిర్మించే పరిస్థితి లేక ఇన్నాళ్లు పూరిగుడిసెల జీవనం కొనసాగించిన పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ గెలుపు ఒక వరం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదలకున్నది ప్రియతమ నాయకురాలుధనసరి సీతక్కప్రత్యేక చొరవతో కొత్తగూడ మండలంలోని ఇందిరమ్మ ఇల్లు అధికంగా మంజూరు కావడం జరిగింది . అందులో భాగంగా నేడు కొత్తగూడ మండల కేంద్రం లో గాంధీనగర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలు ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ.. మా పూర్తి జీవితాలలో కూడా సొంత ఇల్లు కట్టుకుంటామని ఆశ లేకుండా బతుకుతున్న మాకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్యులు సీతక్క గారి దయతో మా సొంతింటి కల నెరవేరబోతున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది మా సొంత ఇంటి కలలు నిజం చేసిన స్థానిక మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు...




# నర్సంపేట సోషల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్లో ఆరోగ్యవంతమైన ఆహారంపై అవగాహన కార్యక్రమం

నర్సంపేట మండలం జులై 19(నిజం చెపుతాం న్యూస్ )మానవాళికి ఆరోగ్య కరమైన ఆహారం అనేది ముఖ్యమైనది అందుకే భారత ప్రభుత్వానికి చెందిన ఫస్సయ్ ప్రారంభించిన ఆరోగ్యవంతమైన ఆహారంపై అవగాహన కార్యక్రమం. లో భాగంగా నర్సంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో డ్రాయింగ్ కంపిటేషన్ నిర్వహించారు. అందుకు వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పెంపొందించేందుకు ఏది మంచి ఆహారం, ఏది హానికరమైన ఆహారం పై అవగాహన కల్పించుట కొరకు స్కూల్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో వీటిపై అవి1. పోషకాహార జ్ఞానం పెంపు

%–% శరీరానికి అవసరమైన పోషకాల (ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్) గురించిన అవగాహన.

2. జంక్ ఫుడ్ తగ్గించడం

%–% అధిక ఉప్పు, చక్కెర, కొవ్వు కలిగిన ఆహారం తగ్గించాలి.

3. చిన్న వయసులోనే ఆరోగ్య అలవాట్లు పెంపొందించాలి.

4. విద్యార్థులు తమ కుటుంబాలు, సమాజాన్ని ప్రభావితం చేయగలగాలి.

.రోజూ బ్రేక్ఫాస్ట్ తప్పకుండాచేయాలి




.ఫ్రూట్స్, వెజిటబుల్స్ ఎక్కువగా తినాలి

.నీటిని ఎక్కువగా తాగాలి

.క్యాంటీన్లో హైజీనిక్ ఫుడ్ తీసుకోవాలి

.ప్యాకెజ్డ్ ఫుడ్స్ తీసుకోవడంలో జాగ్రత్త వహించాలి. వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ప్రతి నెల కొకసారి నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో స్వామి, బాలు, వెంకన్న మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# భూభారతి ని తక్షణమే అమల్లోకి తీసుకురావాలి

**- పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలి .**
**- ఎం సి పి ఐ ( యు) డిమాండ్ .**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 19(నిజం న్యూస్)ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎం సిపిఐ (యు ) నాయకులు ఈరోజు నర్సంపేట ఆర్డీవో గారి ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఎంసిపిఐ (యు)నాయకులు మాట్లాడుతూ భూ భారతి అమలు చేయకపోవడం మూలంగా రైతుల భూముల సమస్యలు తీవ్రతరం అయ్యాయని భూభారతి అమలుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు . గత 15 ఏళ్లుగా నర్సంపేట పట్టణంలో 111 లో సర్వే నెంబర్ లో పేదలు వేసుకున్న గుడిసెలకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు .కాలనీ వాసుల కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని , అన్నారు .అంతర్గత రోడ్లు , డ్రైనేజీ , మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలని వారు కోరారు .సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న క్రమంలో కాలనీలో హెల్త్ క్యాంపులను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు .వినతి పత్రం అందజేసిన వారిలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న ,మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ , రైతు సంఘం రాష్ట్ర నాయకులు నాగేల్లి కొమురయ్య , ఎంసీపీఐ (యు)డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ,ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ పాల్గొన్నారు .




# కోర్టు భవనాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 19 నిజం న్యూస్ మరిపెడ మండల కేంద్రంలోరాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన కోర్టు మరిపెడకు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు, మంజూరయ్యాయి. శనివారం మహబూబాబాద్ జిల్లా జడ్జి మోడల్ స్కూల్ భవనాన్ని, బాలికల వసతి గృహం ఆదర్శ పాఠశాల భవనాలను జిల్లా జడ్జీ, ఎండి అబ్దుల్ రఫీ , తొర్రూర్ జడ్జి దిరాజ్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోర్టు అవసరాలకు సరిపడే విధంగా భవనానికి మరమ్మత్తులు చేయాలని సూచించారు. మరిపెడ లో న్యాయవ్యవస్థ బలోపేతానికి అసోసియేషన్ కృషి చేయాలని కోర్టు వచ్చే మంచి భవిష్యత్తు ఉ ందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవన మరమ్మత్తులు అధికారుల సహకారంతో త్వరితగతిన పూర్తి చేయిస్తామని కోర్టు ప్రారంభానికి సానుకూలత వ్యక్తం చేసిన జిల్లా జడ్జీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో కె. కృష్ణవేణి ఆర్ ఐ.శరత్ చంద్ర సీఐ రాజకుమార్ ఎస్ఐ సతీష్ గౌడ్ న్యాయవాదులు తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముకుందరావు చిలకలూరి వెంకటేశ్వర్లు, బానోతులాలు లింగాల శ్రీను ఆర్ల శ్రీను సైదులు శ్రీశైలం వెంకటేశ్వర్లు ఉప్పలయ్య మహేష్ భాస్కర్ అశోక్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక ఇన,బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే

రామగుండం జూలై 19,(నిజం న్యూస్)తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతిక విలువలకు,మరియు భక్తి భావానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటున్న ఈ సందర్భంగా,స్థానిక ఎమ్మెల్యే మల్కాపూర్ గ్రామంలోని పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా.. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా,అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని తల్లిని ప్రార్థించిన ఎమ్మెల్యే.ఆలయంలో భక్తులతో కలిసి పాల్గొని సంప్రదాయ పద్ధతుల్లో పూజలు చేశారు.ఆయన అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శక్తిగా నినాదాలు చేయడంతో భక్తుల మధ్య భక్తిరసం ఉప్పొంగింది.ఈ పూజా కార్యక్రమం అనంతరం,గ్రామస్తుల నుండి వచ్చిన విజ్ఞాపనల నేపథ్యంలో,ఎమ్మెల్యే వెంటనే గ్రామ అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా మల్కాపూర్ నుండి, గంగానగర్ కు వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో ఉన్న పాత కల్వర్టు పూర్తిగా శిథిలమైన స్థితిలో ఉండటంతో,ఆయన స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.పౌరుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న ఈ కాల్వ మార్గాన్ని వెంటనే పునర్నిర్మించాల్సిన అవసరం ఉన్నదని గుర్తించిన ఆయన, సంబంధిత శాఖ అధికారులను వెంటనే అక్కడికి పిలిపించి,స్థల పరిశీలన చేయించారు.ప్రజల భద్రత,రవాణా సౌలభ్యం దృష్టిలో ఉంచుకుని, అత్యవసర చర్యలుగా నూతన కల్వర్టు నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలనే ఆదేశాలు ఇచ్చారు.అలాగే పనులు వేగంగా పూర్తయ్యేలా రోజువారీ మానిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు.ఇది తెలంగాణ ప్రభుత్వ సంకల్ప బలానికి,ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా తీసుకుంటున్న చర్యలకు అద్దం



పడుతుంది.ప్రజల సమస్యల పట్ల ఎమ్మెల్యే అపారమైన నిబద్ధత,ప్రజల సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న విలువలను ఈ సందర్భంగా మనం మరల గుర్తు చేసుకోవచ్చు"బోనాల పండుగ మాకు ఒక ఆధ్యాత్మిక ఉత్సవమే కాదు,ఇది మన ఐక్యత,మన గొప్ప సంస్కృతి,మన విలువలకు నిదర్శనం.ఈ సందర్భం ప్రజలకు శుభం కలగాలని, అన్నివిధాలా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను," అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.ఈ వేడుకలు ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే ప్రజానేతల స్వభావాన్ని స్పష్టంగా ప్రతిబింబించాయి. భవిష్యత్తులో కూడా ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని,ప్రజల సహకారంతో ప్రాంతాన్ని అభివృద్ధి ఇన్ మార్గంలో దూసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 19 నిజం న్యూస్ మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి జీవన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. -1, కంప్యూటర్ సైన్స్ పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో ఓసి బీసీలకు 55%, ఎస్సీ ఎస్టీలకు, 50% మార్కులు కలిగి ఉండాలన్నారు. సెట్/ నీట్/ పి హెచ్ డి తోపాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 22, 23 తేదీలలో సాయంత్రం 4:30 నిమిషాల లోపు కళాశాలలో అందించాలన్నారు. కళాశాల విద్యా కమిషనర్ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు.

## రంగనాయక గుట్ట ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



జడ్చర్ల జులై19, (నిజం చెపుతాం) శనివారం నియోజకవర్గం శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి (ఎమ్మెల్యే) మరియు.. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి .... శ్రీ రంగనాయక స్వామి దేవాలయం అధ్యక్షులు కాల్వా రాంరెడ్డి .. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్ కావేరమ్మ పేట మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం . కౌన్సిలర్ చైతన్య .. కాంగ్రెస్ నాయకులు పొతేధర్ శశి మరియు శ్రీనివాసులు ముదిరాజ్ ఓల్డబజార్.. 25/07/2025 %ఱ% 22/08/2025 వరకు జరిగే పెద్ద గుట్ట జడ్చర్ల శ్రీ రంగనాయక స్వామి శ్రావణ మాసం ఉత్సవాలు భాగంగా గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



జడ్చర్ల జులై 19 (నిజం చెపుతాం)మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్ ,జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి దర్గా దర్శనంహజ్రత్ సయ్యద్ మహాబ్బత్ అలీషా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలుమైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్ గారు,జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి నేడు (19 జూలై 2025) జడ్చర్ల కేంద్రంలోని కోషి గుట్టలో ఉన్న ప్రసిద్ధ హజ్రత్ సయ్యద్ మహాబ్బత్ అలీషా దర్గాను ర్శించుకున్నారు.ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి, నియోజకవర్గ శాంతి, సమృద్ధి మరియు ప్రజల అభివృద్ధికి అల్లా దర్బారులో దువా చేశారు.దర్గా నిర్వాహకులు మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్,ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనేక ముస్లిం పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధార్థ హై స్కూల్‌లో గోరింటాకు సంబరాలు



తొర్రూరు జూలై19 (నిజం చెప్పుతాం) ఆషాడ మాస ప్రత్యేకతలలో భాగంగా గోరింటాకు ప్రాధాన్యతను తెలుపుతూ శనివారం పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు చేతులకు గోరింటాకు పెట్టుకుని, గాజుల సవ్వడి సందడి చేశారు.గౌరీ మాతకు ప్రత్యేక పూజలు చేసి పాటలు పాడుతూ ఒకరి చేతికి మరొకరు గోరింటాకు పెట్టారు.ఎర్రగా పండిన చేతులను చూసి మురిసిపోయారు.ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయ ప్రకాష్ మాట్లాడుతూ...ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకుంటే రుతువు మారిన వేళ కాళ్లు ,చేతులు, గోళ్లు శుభ్రపడతాయని, గోరింటాకు పెట్టుకోవడం భారతీయ సమాజంలోని అన్ని కుల మతాల మహిళలు సౌభాగ్యంగా సాంప్రదాయకంగా భావిస్తారన్నారు. రోగ నిరోధకంగా పనిచేయడంతో పాటు అంటూ వ్యాధులను కూడా దూరం చేస్తుందని తెలిపారు.గోరింటాకు మహిళలకు సౌభాగ్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంచగూడెం గ్రామంలో బండి అల్లోరు అలియాస్ భారత్ 25వ వర్ధంతి సభ



కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 19(నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడెం గ్రామంలో విప్లవ వీరుడు బండి అల్లోరు అలియాస్ భారత్ గారి 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మృతి నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో నర్సంపేట్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క హాజరై, బండి భారత్ త్యాగాలను స్మరించుకుంటూ ఆయన జీవిత పోరాటం గురించి ఉదాత్తంగా ప్రసంగించారు.సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బండి భారత్ వీరమరణం వెనుక ఉన్న ఉద్యమ చరిత్రను యువత తెలుసుకోవాలని నేతలు ఆకాంక్షించారు.

## జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి శరవేగంగా చర్యలు -ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల జులై19 (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డు త్రిశూల్ నగర్ పరిధిలోని 27 వార్డులకు చెందిన అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం నాడు శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ పనుల కోసం సుమారు రూ.1.35 కోట్లు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి కౌన్సిలర్ రాజు చైతన్య చవాన్ రమేష్ కాంగ్రెస్ నాయకుడు నిత్యానందం అశోక్ కుమార్ యాదవ్ బాలరాజు ఆనంద్ అనంత కిషన్ మాజీ ఎంపీటీసీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## కీచక టీచర్ ను సహకరించిన ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలి

**- బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**



మహబూబాబాద్, జులై, 19, టౌన్ రిపోర్టర్, హేచ్చు ప్రవీణ్ (నిజం న్యూస్)ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీసులో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ రవీందర్ ను కలిసి బయ్యారం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేయాలని ఆర్ సి ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఐదు ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో దాదాపుగా 2500 మంది విద్యార్థినీ విద్యార్థులను తమ తల్లిదండ్రులు చదువు చెప్పే గురువులపై ఎంతో నమ్మకంతో గురుకుల పాఠశాలలో పంపించడం జరుగుతుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా డైట్ చార్జీ మంచి పౌష్టికాహారం అందిస్తుంది మరియు ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇస్తున్నారు. ఇలాంటి సందర్భంలో విద్యాబుద్ధులు నేర్పవలసిన గురువులు కీచకులుగా మారి అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఇట్టి విషయం గత రెండు నెలలు కావస్తున్నా కూడా పాఠశాల ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ లు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ కీచక టీచర్కు మద్దతుగా నిలిచారు. దీంతో ఆగ్రహించిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ పోలీసు డిపార్ట్మెంట్ వారికి దరఖాస్తు చేసుకోగా విచారణ జరిపి జైలుకు పంపించడం జరిగింది. ఇటువంటి కీచక టీచర్కు సహకరించి, అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోని ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలు నాయక్, మరిపెడ మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం జూలై 19, (నిజం న్యూస్) సమీకృత జిల్లా కలెక్టరేట్ లో..విద్యార్థుల ప్రమాణాల పెంపుకు చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం విద్యార్థుల ప్రమాణాల పెంపుకు చేపట్టాల్సిన చర్యలపై, సంబంధిత అధికారులు,హెడ్ మాస్టర్ లతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన సర్వేలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 9వ తరగతి, 10వ విద్యార్థులకు తెలుగు,ఆంగ్లం చదివి అర్థం చేసుకోవడం కేవలం 53 శాతం మాత్రమే చయగలుగుతున్నారని,భాష అర్థం చేసుకోలేక పోతే మ్యాథ్స్,సైన్స్ వంటి పాఠ్యాంశాలు అర్థం చేసుకోలేరని,దీనిని హెడ్ మాస్టర్ లకు నోట్ చేసుకోవాలని, పిల్లలకు భాష పై కనీస పరిజ్ఞానం పెరిగే విధంగా విస్తృతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. 9వ తరగతి లో 31 శాతం విద్యార్థులకు మాత్రమే బేసిక్ మ్యాథ్స్ బాగా చేస్తున్నారని, రాష్ట్రంలో 40 శాతం ఉంటే మన దగ్గర ఇంకా తక్కువ ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.గణిత ఉపాధ్యాయులతో హెడ్ మాస్టర్ లు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని,మన దగ్గర ఉన్న విద్యార్థులకు వినూత్న పద్ధతులలో విద్యాభ్యాసం నేర్పించాలని,ఇదే ఫలితాలు కొనసాగితే ఉపాధ్యాయులు సెలవు పై వెళ్ల వచ్చని కలెక్టర్ తెలిపారు. సైన్స్,సోషల్ సబ్జెక్టులలో కూడా మన దగ్గర 30 శాతం విద్యార్థులు మాత్రమే రాణిస్తున్నారని,ఇది చాలా ఆందోళనకరమైన అంశమని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ సంబంధించి ఉన్న పెండింగ్ ఇబ్బందులు వారం రోజులలో సెట్ చేసుకోవాలని,వారం రోజులలో 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలోని హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులతో పాటు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్స్ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ సిలబస్ సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.స్టాఫ్ మీటింగ్ లలో అకాడమిక్ చర్చలు జరగాలని,ప్రతి నెల 25న పాఠశాలలను ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి విద్యార్థుల ప్రగతి సిలబస్ అమలు బోధన అభ్యాస ప్రక్రియపై సమీక్షించాలని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల ఐచ్ఛిక సెలవుల జాబితాను విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పంపించాలనిహై స్కూల్ మానిటరింగ్ మరింత పెరగాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల అభివృద్ధికి చేయూత అందించాలి

**- డీఈవో రవీందర్ రెడ్డి**



తొర్రూరు జులై19 (నిజం చెప్పుతాం)ప్రభుత్వ బడుల అభివృద్ధికి స్థానికులు చేయూత అందించాలని డీఈఓ రవీందర్ రెడ్డి అన్నారు.లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు జన్మ దినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో సేవా తరుణి ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన, విద్యార్థుల అభివృద్ధికి సంస్థ పాటుపడటం ప్రశంసనీయమన్నారు. సేవా తరుణి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ బుచ్చయ్య, లయన్స్ రీజియన్ సలహాదారు డాక్టర్ రాజేందర్ రెడ్డి, డిస్ట్రిక్%ాం% కోఆర్డినేటర్ శారద, %ఱశీశ్రీ ూూ% డాక్టర్ పి కిరణ్ కుమార్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప, సేవాతరుణి ప్రధాన కార్యదర్శి కూన పద్మావతి, కోశాధికారి వేముల మంజుల, శైలజ, ఉమా రెడ్డి, రజిని, సబిత, విమలతదితరులు పాల్గొన్నారు.

## 50 కేజీల బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్ నునవత్ రమేష్ నాయక్



గూడూరు ప్రతినిధి జులై 19 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ముల శ్రీనువాస్ ఇటీవలే అకాల మరణం పట్ల చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు మండల సీనియర్ నాయకులు కోరె కుమారస్వామి మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ బానోతు హరి నాయక్ సాంబయ్య యువ నాయకులు దోమ సతీష్ బండారి యుగంధర్ కృష్ణ గౌడుగు మునేష్ తేజ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 23న ములుగుకు మంద కృష్ణ మాదిగ రాక

**- హక్కులను సాధనకు వేలాదిగా తరలి రండి**

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 19(నిజం చెపుతాం ఏటూరు నాగారం)ఏటూరునాగారం మండలం శంకరాజు పల్లి గ్రామలో వికలాంగుల గ్రామం సదస్సు కార్యక్రమంలో ఆత్మూరి సమ్మయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా మండలం ఇన్చార్జి ఆత్మూరి లక్ష్మయ్య మాదిగ మాట్లాడుతూ ములుగు జిల్లాకు మంద మందకృష్ణ మాదిగ రానున్న సందర్భంగా వికలాంగులు అత్యధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ను తప్పి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పారని. వికలాంగులకు 6000 .వితంతువులకు వృద్ధులకు 4000 రూపాయల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రిజర్వేషన్లు నాలుగు శాతం రాజకీయంగా సంక్షేమాలు అమలు చేయాలని వారి ఆత్మాభిమానాన్ని కించపరిచే విధంగా చూస్తే ఊరుకునేది లేదని వికలాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారి డిమాండ్లను నెరవేర్చాలని పిలుపునిచ్చారు మందకృష్ణ మాదిగ 23న రానున్న తరుణంలో గ్రామాల్లోని వికలాంగులు వితంతువులు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పైన పోరాటానికి మరో మారు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేయటం లో మొదటి అడుగులో వుందని మ్యానిఫెస్టోలో పెట్టినా హామి ఇంత వరకూ అమలు చేయక పోవడం చాలా హీనమైన చర్య అని దివ్యంగులకు ఇచ్చిన మాట కూడా నిలపెట్టుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వికలాంగులకు న్యాయం చెయ్యాలని అదే కాకుండా . మంద



కృష్ణమాదిగ ములుగు కి రానున్న తరుణంలో వికలాంగుల ఆత్మగౌరవాన్ని మరో మారు సాటి చెప్పేలా ఉండాలని జిల్లాలోని వికలాంగులు వృద్ధులు వితంతువులకు అండగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు మన కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి మరో మారు మన వెను వెంట ఉండటానికి సిద్ధంగా ఉన్నారని జిల్లాలోని వికలాంగుల సమాజం పెద్ద మొత్తంలో ములుగు నీ చుట్టు ముట్టేలా. తరలిరావాలని మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆత్మూరు బిక్షపతి వికలాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ కార్యదర్శి తాటిపెల్లి కొమురయ్య తాటి తులసి రామ్ పొన్న గోపయ్య వృద్ధులు వలస బాబు తాటిపెల్లి రాజయ్య దేవలపల్లి సమ్మయ్య ఆతుకూరి బతుకమ్మ వితంతువులు చేన్న నరసమ్మ ఆత్మూరు సంజీవ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూలై 19: భూపాలపల్లి పట్టణంలోని బాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శనివారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీఎస్ యుఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా 21 అండర్ గ్రౌండ్ లో నడుస్తున్నాయి. గత మూడు సంవత్సరాల కాలం నుండి సింగరేణి అధికారులు అండర్ గ్రౌండ్ గనులు లాస్ లో నడుస్తున్నాయని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశం అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను లాసు చూపించి భవిష్యత్తులో ఓపెన్ కాస్ట్ గనులుగా మార్చే కుట్ర జరుగుతుందని కార్మిక వర్గం ఆందోళన గురవుతుంన్నారు.గత నాలుగు నెలల క్రితం బలరాం నాయక్ సింగరేణికి నూతనంగా సింగరేణి డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులలో పర్యటించిన సందర్భంగా అండర్ గ్రౌండ్ గనులు లాస్ లో నడుస్తున్నాయి. అధిక బొగ్గు ఉత్పత్తి చేయాలంటే ఏం చేయాలని కార్మికులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి విషయంలో కార్మికులు క్లుప్తంగా డైరెక్టర్ కి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలుచెప్పడం జరిగింది అని అన్నారు. ఎస్ డి ఎల్, ఎల్ హెచ్ డి యంత్రాలు పాతబడిపోయాయి కొత్త యంత్రాలను సప్లై చేయాలని యంత్రాలకు సంబంధించిన స్పేర్ పార్ట్స్ నాసిరకం సప్లై చేస్తున్నారు. అండర్ గ్రౌండ్ గనులకు స్టవింగ్ కోసం ఇసుక సప్లై కావడంలేదని ట్రబ్బులు తక్కువగా ఉన్నాయని కొత్త ట్రబుల్ సప్లై చేయాలనిఅదేవిధంగా కార్మికులకు సంబంధించిన పనిముట్లు కూడ నాసిరకం సప్లై చేస్తున్నారని అనేక సమస్యలు డైరెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇట్టి సమస్యలు అన్ని త్వరలో పరిష్కరిస్తామని చెప్పిన డైరెక్టర్ నాలుగు నెలల సమయం గడిచినప్పటికీ ఇప్పటివరకు పట్టించుకోకపోవడంలో అంతరాయం




ఏమిటి, ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థకు కోట్లాది రూపాయల లాభాలు నస్తున్నయి అండర్ గ్రౌండ్ గనుల ను కంపెనీ ఎందుకు పట్టించుకోవడం లేదు,అంటే భవిష్యత్తులో అండర్ గ్రౌండ్ గనులు అన్నిటిని కూడా ఓపెన్ కాస్ట్ గనులుగా మార్చే కుట్ర జరుగుతుందని ఇప్పటికే ఉత్తర తెలంగాణలో 9 ఓపెన్ కాస్ట్ గనుల తోటి బొందల గడ్డలుగా తయారైంది పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ గనులు బంద్ చేసి ఓపెన్ కాస్ట్ గనులు తవ్వితే భవిష్యత్తులో భావితరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతాయని ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతుందని రాష్ట్రప్రభుత్వం కంపెనీ ఇలాంటి ఆలోచనలను మానుకొని అండర్ గ్రౌండ్ గనులను పూర్తిస్థాయిలో నడపాలని భవిష్యత్తులో కూడా ఓపెన్ కాస్ట్ గనులు తీయకుండా నూతనంగా అండర్ గ్రౌండ్ గానులు తవ్వి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గట్టయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కంపెనీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోదాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాదరెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు,జయశంకర్,ఎం.డి సాజిత్యగేందర్, నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణ, రవితదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం...

**- ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ**

**- మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు...**

గోవిందరావుపేట ప్రతినిధి జూలై 19(నిజం చెబుతాం) గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన తుమ్మల భద్రయ్య, మామిడి అన్నమ్మ మరియు వల్లపుదాసు లచ్చమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య,



మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మండల నాయకులు సూరపనేని సాయిబాబు, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రాజు, మాజీ ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, మాజీ సర్పంచ్ లావుడ్య లక్ష్మి –జోగా నాయక్, వంగూరి నాని తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**- వెంకటాపురం, వాజేడు మండలాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ**

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 19 (నిజం చెపుతాం వాజేడు)ములుగు జిల్లా వెంకటాపురం మరియు వాజేడు మండలాల్లోనూతనంగా మంజూరైన రేషన్ కార్డులను శనివారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు లబ్దిదారులకు



అందజేశారు. వెంకటాపురం మండలంలో 551 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా, వాటిలో 2 వేల 391 కుటుంబ సభ్యులు నమోదు అయ్యారు. వాజేడు మండలంలోని రైతు వేదికలో 953 కార్డులు పంపిణీ చేయగా, వాటిలో దాదాపు 2 వేల మందికి పైగా కుటుంబ సభ్యులు యాడ్ చేయబడ్డారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మహేందర్ జి, తహసీల్దార్లు ఎంపీడీవోలు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వసతి గృహాలలోఫుడ్,సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసం, పై ప్రత్యేక దృష్టి పెట్టాలి





**- అన్ని వసతి గృహాలలో ప్రత్యేక అధికారులు ఫుడ్,సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసం, పై ప్రత్యేక దృష్టి పెట్టాలి,**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్,జులై,19,టౌన్ రిపోర్టర్, హేచ్చు ప్రవీణ్ (నిజం న్యూస్)జిల్లాలోని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఫుడ్, సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసం, తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ ద్వారా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు, అందులో భాగంగా ఈరోజు ఉదయం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ప్రతి వసతి గృహానికి ఒక అధికారి నియమించి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన అన్నారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెలో ప్రకారం పిల్లలకు రుచికరమైన పౌష్టిక ఆహారం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం స్నాక్స్, తదితర అన్ని సౌకర్యాలు అందుతున్నాయో లేవో తనిఖీ చేయాలన్నారు, వసతి గృహాల పరిసర ప్రాంతాలలో ప్రతినిత్యం సానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య నివేదికలు పరీక్షలు నిర్వహించి సిద్ధం చేయాలని సూచించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు, వసతి గృహాలలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు, విద్య నైపుణ్యత పెంపొందించడం కోసం ప్రభుత్వం కల్పించిన డిజిటల్ క్లాసులు, ఏఐ ద్వారా విద్య బోధనలు వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అవన్నీ ప్రతి వసతి గృహాలు, విద్యాసంస్థలలో అమలు చేయాలని, ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరచడానికి తీసుకోవలసిన చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన సూచించారుపిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలని అవసరం అయిన చోట మానసిక నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని, తద్వారా పిల్లలు ఉన్నతమైన స్థాయిలో రావడం కోసం దోహదపడతాయని ఆయన సూచించారు, ఈరోజు జిల్లా స్థాయి అధికారులు అందరూ వారికి కేటాయించిన వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు, పై ఐదు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఏలాంటి నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా పకడ్బందీగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# వేములవాడ ఏరియా ఆస్పత్రిలో అవినీతి అక్రమాలపై ఆరోగ్య శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు

**- కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వేములవాడ**

**- సమగ్ర విచారణకు డిమాండ్**

వేములవాడ,జులై 19,(నిజం చెపుతాం)వేములవాడ ఏరియా ఆసుపత్రిలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ డా. ఎస్. సంగీత సత్యనారాయణను వారి



కార్యాలయంలో వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. ఆస్పత్రిలో జరిగిన అక్రమాలు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో రోగులకు తలెత్తిన ఇబ్బందులు, మౌలిక సదుపాయాల ఘోర లోపాలు తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ, పేద రోగులను నష్టపెట్టే విధంగా కొనసాగిన అవినీతి వ్యవహారాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కమిషనర్ ఫిర్యాదు స్వీకరించి, సమగ్ర విచారణకు హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ఘనంగా గోరింటాకు మహోత్సవం కార్యక్రమం

వేములవాడ,జులై 19,(నిజం చెపుతాం)విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ,దుర్గ వాహిని ఆధ్వర్యంలో శనివారం వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్లో సామూహిక గోరింటాకు ఉత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పట్టణ మహిళా మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి రుద్రోజు స్వరూప రాణి గారు ప్రారంభించి వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు మరియు గోరింటాకు ,మహిళా మణులు అందరూ పెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు. గోరింటాకు, సనాతన ధర్మంలో విశిష్టతను వివరించారు. సామూహిక గోరింటాకు ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మహిళలు చెప్పరు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యద్యక్షులు చేపూరి అశోక్ , జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, జిల్లా సహ కార్యదర్శిలు,గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, పట్టణ కార్యదర్శి గౌరీశెట్టి శ్రీనివాస్, మామిడిశెట్టి శరత్, కటకం ప్రశాంత్ అధిక సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొన్నారు.



# మేడారం జాతరకు వారం రోజుల్లో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం: మంత్రి సీతక్క



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 19(నిజం చెపుతాం) ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయం ఆధునీకరణ పనుల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. శనివారం తెలంగాణ సచివాలయంలో అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాబోయే మేడారం జాతరకు సంపూర్ణ ఏర్పాట్లు చేసేందుకు సమావేశం అయినట్లు తెలిపారు. ఆదివాసిల సంప్రదాయాలను, పూజారుల ఆలోచనలకు అనుగుణంగా మేడారం ఆధునీకరణ పనులు చేపట్టాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. సీఎం ఆదేశానుసారం భక్తులకు సౌకర్యాలు కలిగించే విధంగా ఆలయ ప్రాంగణాన్ని ఆధునీకరణ చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ లో ఉన్న కారణంగా సమావేశానికి రాలేకపోయారని తెలిపారు. మంత్రి సురేఖ సూచన మేరకు మేడారం ఆధునీకరణ రాషసాయి రెండో సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సమ్మక్క సారలమ్మల ప్రధాన గద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా పరిసరాలను భక్తుల ఆకాంక్షల మేరకు, పూజారుల ఆలోచనల మేరకు విశాలంగా తీర్చిదిద్దుతామన్నారు. పూజారుల ఆలోచనలు కనుగుణంగానే మేడారం మాస్టర్ ప్లాన్ ఉంటుందని తెలిపారు. ఒక వారం రోజుల్లో గద్దెల చుట్టూ ఆధునీకరణ పనులకు సంబంధించి ప్లాన్ను సిద్ధం చేస్తామన్నారు. పూజారుల ఆమోదంతో పనులు ప్రారంభిస్తామని, పనుల ప్రతి దశలో వారి అభిప్రాయాలను తీసుకొని ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. వచ్చే జాతర లోపు చేయాల్సిన పనులను ముందస్తుగా చేపడుతామన్నారు. భక్తులు పుణ్య స్నానాలు చేసే జంపన్న వాగు అభివృద్ధి కోసం ఐదు కోట్లు మంజూరు చేశామని అన్నారు. జంపన్న వాగు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అత్యవసర సేవలు, భద్రత, వైద్య సిబ్బంది, పూజారులు, భక్తులకు, మీడియా ప్రతినిధులకు మరిన్ని వస్తువులు కల్పించే విధంగా గుడి చుట్టూ ఏర్పాట్లు చేస్తామన్నారు. మేడారంలో బస చేసే భక్తులకు ఎలాంటి లోటు రాకుండా అన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కుంభమేళాలో భక్తులకు వసతులు కల్పించిన ఏజెన్సీ లను సంప్రదించి వారి సలహాలు తీసుకుంటామని వివరించారు.

## వర్షం పడితే స్కూల్ పిల్లలకు ఇబ్బంది






జడ్చర్ల జులై19, (నిజం చెపుతాం). శనివారం వర్షం పడిన కారణంగా స్కూల్ నుంచి కోల్వాయి తాండ గ్రామానికి వెళ్లడానికి చాలా ఇబ్బంది జరుగుతున్నది . స్కూలు విద్యార్థులకు ఇబ్బంది కాకుండా అధికారులు పట్టించుకోవాలని గ్రామ విద్యార్థులకు రోడ్ సహకారం చేయాలని స్కూల్ విద్యార్థుల భవిష్యత్తు కోసం రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని తండావాసులు కోరుతున్నారు. జడ్చర్ల . శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ..స్కూల్ పిల్లలు చదువుకుంటే వాళ్ల భవిష్యత్తుబాగుంటదని. స్కూల్ విద్యార్థులకు రోడ్డు వేసి స్కూలు విద్యార్థులకు మేలు చేస్తారని స్థానిక.జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డినీ తండావాసులు గ్రామప్రజలు కోరుతున్నరు

## ప్రమాదానికి గురి అయిన విద్యార్థులను పరామర్శించిన కొడగల్ యాదయ్య



జడ్చర్ల జులై19, (నిజం చెపుతాం) జడ్చర్ల మండలం గంగాపూర్ దగ్గర ఆటో ప్రమాదానికి గురైన కాలేజీ విద్యార్థినిలను .చిరుగాని కృష్ణయ్య.మీదే ప్రకాష్. లింగంపేట్ రాములు. లక్ష్మణ్ నాయక్ తండాకు చెందిన మూడవత్ మధు. కొడుగల్ చెందిన. దగ్గుల ప్రవళిక. పరామర్శించిన కొడుగల్ యాదయ్య. ఇంతియాజ్ ఖాన్. లక్ష్మీ శంకర్ నాయక్. రమేష్. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు చెప్పారుల్ యాదయ్య

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం






### - గత పాలకులు మోత్కరావుపేట చందుర్తి రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తేలేకపోయారు
### - ఛందుర్తి మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

చందుర్తి జూలై 19(నిజం న్యూస్):ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శనివారం చందుర్తి మండల కేంద్రంలోని పెరిక కళ్యాణ మండపంలో నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందన్నారు... చందూర్తి మండలంలో 254 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని,1995 మంది పేర్లను నూతనంగా నమోదు చేయటం జరిగిందని వీటి ద్వారా దాదాపు 2249 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు.. గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్కా పథకాన్ని రద్దు చేయకుండా నూతన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. దేశంలోనీ పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్మే ప్రారంభం చేసిందని అన్నారు..గత పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి పేద ప్రజలను నిలువునా కెసిఆర్ మోసం చేశాడని దుయ్యబట్టారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం-2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు... బీసీ బిల్లు అసెంబ్లీ లో అమలు చేసే సందర్భంలో అందులో విప్ భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు..

**త్వరలోనే చందుర్తి మోత్కూరురావు పేట రోడ్డు పనులు ప్రారంభం...**

త్వరలోనే మేడిపల్లి చందుర్తి మండలాల ప్రజల కోరిక చందుర్తి మోత్కూరురావు పేట రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయి పేర్కొన్నారు..గత పది సంవత్సరాలలో కనీసం రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తీసుకరలేకపోయారని అన్నారు.. కానీ తను గెలిచిన 11 నెలలోపే అటవీ అనుమతులు తీసుకురావడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది తెలిపారు..

## సీసీ రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 19 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ పట్టణంలోని భూలక్ష్మి కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.నాణ్యతా ప్రమాణాలు కలిగి రోడ్ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహార్, శ్రీనివాస్ యాదవ్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, కాలనీ పెద్దలు రామిరెడ్డి, బాలరాజు, నరసింహారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాభకు తరలి రావాలి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 19 (నిజం చెపుతాం) కీలకమైన సిపిఐ జిల్లా మహాసభలు జూలై 23 24 తేదీల్లో వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో జరుగుతాయని జిల్లా నలుమూలల నుంచి నేతలు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ కోరారు. శనివారం వనపర్తి సిపిఐ ఆఫీసులో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసిన అనంతరం పట్టణ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడారు. 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతు ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని మోసం చేసిందన్నారు.దేశంలో పేదలు పెద్ద సంఖ్యలో ఆకలితో మగ్గుతుండగా దేశ సంపదను సంపన్నులకు దోచిపెట్టే విధానాలను బిజెపి అంతరిస్తుందన్నారు. కార్మికులు కర్షకులు రైతులు ఉద్యోగులు నిరుద్యోగుల సమస్యలేని పరిష్కారం కాలేదు అన్నారు. ఆర్ గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రుణమాఫీ రైతు భరోసా తదితర పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పాలమూరు రంగారెడ్డి భీమా కే ఎల్ ఐ నెట్టెంపాడు కోయిల్ సాగర్ తదితర ప్రాజెక్టులు పూర్తి కాలేదని, పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటిని సాధించేందుకు పోరాట రూపాలను మహాసభలో నిర్ణయించడం జరుగుతుందన్నారు. మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం సాంబశివరావు వస్తున్నారని జిల్లా నేతలు కార్యకర్తలు ప్రజలు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు జిల్లా నల్గొండ నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్మిక సభ్యులు కళావతమ్మ, సిపిఐ పట్టణ సహకార దర్శి గోపాలకృష్ణ, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమన్న ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి, లక్ష్మీనారాయణ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మున్సిపాలిటీలో కుంటుపడుతున్న అభివృద్ధి



### - పెబ్బేర్ టిఆర్ఎస్ మండల కమిటీ

పెబ్బేరు మండలం రిపోర్టర్ జూలై 19 (నిజం చెపుతాం)గత వారం రోజుల నుండి పెబ్బేరు మున్సిపాలిటీలో ఉన్నటువంటి 12 వార్డుల్లో బి ఆర్ ఎస్ నాయకులు సమస్యలపై ప్రజలలోకి వెళ్ళగా ఒకటో వార్డు నుండి 12వ వార్డు వరకు సమస్యలు నిలయంగా మారిందని కంపచెట్లు మురుగు కాలువలు కరెంటు సమస్యలు ప్రజలు వారి దృష్టికి తీసుకురాగా అలాగే గత ప్రభుత్వం అభివృద్ధి పనులకు కేటాయించినటువంటి వివిధ పనులకు గాను కేటాయించడం నిధులను ఇప్పటి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని పెబ్బేరు మున్సిపాలిటీలో అభివృద్ధి ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయాన్ని పెబ్బేరు మున్సిపాలిటీ కమిషనర్ గారిని ఇవాళ కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది వీరిలో పట్టణ బి ఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి వైస్ చైర్మన్ మాజీ కర్ర స్వామి చిన్న ఎల్లారెడ్డి మాజీ %జఅఎవ% మార్కెట్ చైర్మన్ విశ్వరూపం సంబు రాములు సొప్పరి బీచ్పల్లి గొడుగు శాంతన్న గోనెల సహదేవుడు ఎల్ల స్వామి మాజీ సర్పంచ్ సంతోష్ కుమార్ మాజీ వార్డ్ నెంబర్ ఎం రాములు మాజీ వార్డ్ నెంబర్ వేణు భారతి ఎద్దుల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక పారదర్శకంగా జరగాలి





### - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూలై 19 (నిజం చెపుతాం)జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారుల సహాయంతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు అదనపు కలెక్టర్ హాజరయ్యారు. తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ ద్వారా దివ్యాంగులకు పంపిణీ చేయనున్న ఉపకరణాల కోసం వనపర్తి జిల్లాలోని దివ్యాంగులు ఇదివరకే ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకాగా వాటిని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ ద్వారా దివ్యాంగులకు వివిధ సహాయ ఉపకరణాలు పంపిణీ చేసేందుకు ఇటీవల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకోసం, ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ ఉపకరణాల కోసం మొత్తం 215 ధరఖాస్తులు వచ్చాయన్నారు. దివ్యాంగులకు పంపిణీ చేయనున్న ఉపకరణాల్లో వనపర్తి జిల్లాకు రెట్రోఫిటెడ్ మోటార్ వెహికల్స్ 40 మంజూరు చేయగా, 136 దరఖాస్తులు వచ్చాయన్నారు. బ్యాటరీ వీల్ చైర్ లు 12 మంజూరు చేయగా 14 దరఖాస్తులు వచ్చాయన్నారు. మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్ 16 మంజూరు చేయగా 14 దరఖాస్తులు, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వాహనం 1 మంజూరు కాగా దరఖాస్తులు 26, హైబ్రిడ్ వీల్ ఛైర్ 4 మంజూరు కాగా 8 దరఖాస్తులు, లాప్టాప్ లు 14 మంజూరు కాగా 6 దరఖాస్తులు, ఉన్నత విద్య కోసం లాప్టాప్ లు 6 మంజూరు కాగా 6 దరఖాస్తు లు, 5జీ స్మార్ట్ఫోన్స్ 2 మంజూరు కాగా దరఖాస్తు లు 5 వచ్చాయన్నారు. టాబ్స్ 10 మంజూరు కాగా ఒక్క దరఖాస్తు కూడా రాలేదన్నారు.ఆయా ఉపకరణాల పంపిణీ కోసం అర్హులైన దరఖాస్తుదారుల నుండి ధ్రువపత్రాలను వెరిఫై చేసి పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, రవాణా శాఖ అధికారిని మానస, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు సువర్ణావకాశం...





### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 19 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని కోటకదిర గ్రామంలో 8 లక్షల రూపాయల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఈ గ్రామంలోని గ్రంథాలాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, నాయకులు సిజె బెనహర్, సుధాకర్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, మహేందర్ గౌడ్, కె. సాయిలు, కురుమూర్తి, వెంకటేష్, కైసర్, మనెమ్మ మైబు, లాలు పోతన్ పల్లి మోహన్ రెడ్డి , వెంకట్ రాములు , శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# సద్గురువు అనుగ్రహం అందరిపై ఉండాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 19 (నిజం చెపుతాం)శ్రీశ్రీశ్రీ సద్గురు చంద్రమౌళీశ్వర పురుషోత్తమానంద సరస్వతి స్వామి వారి అనుగ్రహం అందరిపైనా ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.శ్రీశ్రీశ్రీ సద్గురు చంద్రమౌళీశ్వర పురుషోత్తమానంద సరస్వతి స్వామి వారి 115వ ఆరాధన మహోత్సవాలు మహబూబ్ నగర్ మండలం లోని కోటకదిర గ్రామంలో వైభవంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సద్గురువు చూపిన మార్గంలో పయనిద్దామని ఆయన సూచించారు. అంతకుముందు 20 లక్షల రూపాయల ముడా నిధులతో నిర్మించనున్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయంలో షెడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, నాయకులు సిజె బెనహర్, సుధాకర్ రెడ్డి, కె. రామచంద్రయ్య, మల్లు అనిల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, మహేందర్ గౌడ్, కె. సాయిలు, కురుమూర్తి, వెంకటేష్, కైసర్, మనెమ్మ మైబు, లాలు పోతన్ పల్లి మోహన్ రెడ్డి , వెంకట్ రాములు , శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపు బిజెపి పార్టీదే





**- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 19 (నిజం చెపుతాం)నేడు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై వనపర్తి జిల్లా స్థాయి కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథి హాజరైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నరగా స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిన రేవంత్ రెడ్డకి కోర్టు మెట్టికాయలు వేస్తే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు సన్నద్ధమవుతుందని స్థానిక ఎన్నికలపై బిజెపి శ్రేణులను కార్యోన్ముఖులను చేయడానికి కార్యాశాలను జరుగుతుందని వార్డు మెంబర్ సర్పంచి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నిక ఏదైనా బిజెపి అన్ని స్థానాలలో అభ్యర్థులను పోటీకి నిలబెట్టాలని ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ ఏదైనా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎంపిక చేసి అభ్యర్థిగా నిలబెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పదకొండు యేళ్ళలో పేదలకు ఉచిత రేషన్ సన్న బియ్యం ఉజ్వల సిలిండర్లు సిసి రోడ్లు ఎల్ఇడి బల్బులు రైతు వేదికలు హరితహారం ద్వారా మొక్కల నాటే కార్యక్రమం ఉపాధి హామీ పథకం వైకుంఠధామాలు స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణం విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తుల వారికి బ్యాంకు రుణాలు ముద్రా రుణాలు వీధి వ్యాపారులకు స్వనిధి రుణాలు పీఎం శ్రీ ద్వారా పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబు సౌకర్యాలు గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామీణ రహదారులు జాతీయ రహదారులు బేటి పడావో బేటి బచావో సుకన్య సమృద్ధి యోజన జీరో అకౌంట్ లు 14%ఽ% 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామపంచాయతీ కార్మికులకు %ఽ% సర్పంచులకు జీతాలు గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణాలు ఇలా అనేక సంక్షేమ పథకాలను గడప గడపకుకు తిరిగి బిజెపికి మద్దతు కూడగట్టినప్పుడే బిజెపి అభ్యర్థి గెలిచే అవకాశం ఉ ంటుందని గుర్తు చేశారు.మరో ముఖ్య అతిథి ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు సంస్థాగత ఎన్నికల జిల్లా ప్రభారీ కొప్పు భాషా మాట్లాడుతూ అబద్ధపు అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా ఇవ్వాల్సిందేనని బీసీ రిజర్వేషన్లు రిజర్వేషన్లపై తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కార్యరూపం దాలిస్తే బీజేపీ మద్దతుతోనే సాధ్యమైందని అలా కాని పక్షంలో 42% రిజర్వేషన్ల పేరుతో బీసీలను మభ్య పెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దోషిగా నిలబెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ కార్యకర్తలను తరిమి తరిమి కొట్టేలా ప్రజలందరిని జాగృతం చేయాలని గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మద్దతుగా నిలబడిన 63,000 మంది ఓటర్లను గడపగడపకు వెళ్లి కలిసి మరొక మారు మోదీకి మద్దతుగా నిలబడి గ్రామాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారుసమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరద్రప్రసాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు మహిళా మోర్చా రాష్ట్ర సాహకోశాధికారి జ్యోతి రమణ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేలమ్మ జిల్లా ఉపాధ్యక్షులు బండా బండారు కుమారస్వామి సుమిత్రమ్మ ఏ సీతారాములు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి బాశెట్టి శ్రీనివాసులు జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా అధికార ప్రతినిధులు గజరాజుల తిరుమలేష్ గోర్ల బాబురావు మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ గంధం ప్రవీణ్ మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్ సత్యనారాయణ పి బాలరాజు అజయ్ గౌడ్ భగవంతు యాదవ్ మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ వెంకటేష్ తిరుపతిరెడ్డి బుచ్చిబాబు గౌడ్ చెన్నయ్య క్రాంతి నాయుడు బాలు నాయక్ మోర్చాల నాయకులు వెంకట్రాంరెడ్డి కాటమోని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీలనియామకం

**- గోవిందరావుపేట మరియు రంగాపూర్ మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీలను నియమించిన ములుగు బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చాపల ఉమాదేవి**

**- గోవిందరావుపేట మహిళా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలిగా తోకల అహల్య**

**- రంగాపూర్ గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మోడెం సమ్మక్క**



గోవిందరావుపేట ప్రతినిధి జూలై 19 (నిజం చెబుతాం) మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడకుల అశోక్ మరియు జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి సూచనల మేరకు గోవిందరావుపేట మండల కేంద్రం మరియు రంగాపూర్ గ్రామాల్లో మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీల కోసం ఏర్పాటు చేసిన గ్రామ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చాపల ఉమాదేవి విచ్చేసి గోవిందరావుపేట మరియు రంగాపూర్ గ్రామ మహిళా కమిటీలను నియమించారు.గోవిందరావుపేట మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ..తోకల అహల్య అధ్యక్షురాలు, గోపిదాసు వజ్రమ్మ ఉపాధ్యక్షురాలు,కొమిరి రమ్య ప్రధాన కార్యదర్శి,కట్లప్రమీలసహాయ కార్యదర్శి,వీరం తులసి కోశాధికారి,ఇమ్మడి విజయ సభ్యురాలు,కొత్తూరు మణి సభ్యురాలు,అజ్మీర సుగుణ సభ్యురాలు,మిరియాల సోమలక్ష్మి సభ్యురాలు రంగాపూర్ మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ..మోడెం సమ్మక్క అధ్యక్షురాలు,జజ్జరి సుజాత ఉపాధ్యక్షురాలు,గడ్డం మంజుల ప్రధాన కార్యదర్శి,జజ్జరి సౌజన్య సహాయ కార్యదర్శి,వాసం కల్పన కోశాధికారి,వాసం లక్ష్మీ సభ్యురాలు,పొడెం లక్ష్మీ సభ్యురాలు వాసం రమ సభ్యురాలు,వంక సరిత సభ్యురాలు,రేగ సుభద్ర సభ్యురాలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతుడు అరెస్ట్

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్**



రాజన్న సిరిసిల్ల,జులై 19, (నిజం చెపుతాం)కార్డ్ యాక్టివేషన్ పేరుతో వాట్సప్ కి ఆప్ లింక్ షేర్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతుడు అరెస్ట్.రాపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల నుండి మొబైల్ ఫోన్స్,సిమ్ కార్డ్స్ సేకరణ,మోసాల అంతరం తిరిగి కొరియర్ ద్వారా పంపడం.నిందుతులకు గుర్తుతేలియని వ్యక్తుల నుండి రాపిడో ద్వారా ప్రతి లక్ష రూపాయలకు 2500 రూపాయల కమిషన్.దేశవ్యాప్తంగా ఎన్ సి ఆర్ పి పోర్టల్ నందు 60 ఫిర్యాదులు , సుమారు 50 లక్షల రూపాయల మోసాలు.ఒక కారు,06 మొబైల్ ఫోన్స్ స్వాధీనం.వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.సైబర్ నిందుతున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సైబర్ టీమ్,సిరిసిల్ల పట్టణ పోలీసులను అభినందించిన హైదరాబాద్ లోని చింతల్,వెంకటరామిరెడ్డి నగర్ కు చెందిన మొహమ్మద్ కలీం పాషా, తండ్రి: బాబుజానీ అనునతడు తనకు పరిచయం ఉన్న హైదరాబాద్ కు చెందిన రషీద్ ఇద్దరు కూడా చెడు వ్యసనాలకు బానిసలు అయ్యి ఎలాగయినా తక్కువ సమయములో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యముతో ఆన్లైన్ ద్వారా ప్రజలను సులువుగా మోసగించి డబ్బులు సంపాదించ వచ్చునే నిర్ణయించుకుని,రషీద్ కి పరిచయం ఉన్న అంకిత్ అనే వ్యక్తి వద్దకు 2025 సంవత్సరములోని ఫిబ్రవరి నెలలో ఇద్దరు కలసి కలకత్తాకు వెళ్లి ఆన్లైన్ ద్వారా ప్రజలను ఎలా మోసాగించాలో అడుగగా అంకిత్ వారికి ఆర్ బి ఎల్ క్రెడిట్ కార్డు కొరకు దరకాస్తు చేసుకొని కార్డు వచ్చిన తరువాత యాక్టివేషన్ కొరకు చూస్తుంటారో వారి యొక్క పేర్లు, ఫోన్ నంబర్స్, క్రెడిట్ కార్డు నంబర్స్ మరియు పాన్ కార్డ్ నెంబర్ లను అంకిత్ వారిద్దరికీ వాట్సప్ ద్వారా పంపిస్తానని,వాటితో క్రెడిట్ కార్డు కొరకు దరకాస్తు చేసుకొన్న వారితో క్రెడిట్ కార్డు కస్టమర్ కేర్ లాగా వీరిద్దరూ మాట్లాడి వారిని నమ్మించి మోసాలకు పాల్పడే వారు అందులో భాగంగా క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ కొరకు బాధితులతో మాట్లాడి వారికి అంకిత్ పంపిన %ూజూ\/శ్రీఱఅఎం% ను పంపితే అట్టి %ూజూ\/శ్రీఱఅఎం% ను క్లిక్ చేసినా లేదా ఇన్స్టాల్ చేసుకున్నా వారి ఫోన్ హ్యాక్ అయ్యిన తదుపరి క్షనాలలో అంకిత్ వారి క్రెడిట్ కార్డులలో ఉన్న డబ్బులను %వ%-కామర్స్ ద్వారా కొనుగోళ్ళు జరిపి డబ్బులన్నీ కాజేసేవాడు.అంకిత్ చెపినట్లు మహమ్మద్ కలిమ్, రసిద్ చేసినందుకు ప్రతి లక్ష రూపాయలకు 2,500/- చొప్పున రాపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వీరిద్దరికీ డబ్బులు పంపించేవారు.ఈక్రమంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన సురేష్ కుమార్ అనే వ్యక్తి వీరి చేతిలో మోసపోగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా సిరిసిల్ల పట్టణ పోలీసులు జిల్లా సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, గంగరెడ్డి, కిట్టు, మహేష్ ఆధ్వర్యంలో టీమ్ ఏర్పటు చేసి సాంకేతికత ఆధారంగా ఈ రోజు హైదరాబాద్ లో పట్టుకోవడం జరిగిందని మిగితా ఇద్దరు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుదన్నారు.అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, సైబర్ టీమ్ గంగరెడ్డి,కిట్టు, మహేష్,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ లను ప్రత్యేకంగా అభినందించారు.

# అన్నార్తులకు 1548 రోజులుగా అన్నదాన సేవలు

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**




వేములవాడ,జులై 19,(నిజం చెపుతాం)ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1548 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కుమారుని పుట్టినరోజు సందర్భంగా గుండెల్లి విజయ్ కుమార్ నవ్యశ్రీ దంపతులు, కారంగుల మధుసూదన్ రావు కవిత దంపతులు శాశ్వత అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. అన్నదాన కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, ప్రతాప నటరాజు, సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలి ప్రభుత్వ విప్ బీర్ల





**-యాదగిరిగుట్టలో బీర్ల శంకర్ సొంత నిధులతో ఉచిత హెల్మెట్ల పంపిణీ**

యాదగిరిగుట్ట,జూలై19(నిజంచెపుతాం) ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వాడకాన్ని అలవాటు చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బీర్ల శంకర్ తన సొంత నిధులతో ఉచితంగా హెల్మెట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాహనదారులు హెల్మెంట్ ధరించక రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బైక్ పై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఏసిపి శ్రీనివాస్ నాయుడు,రూరల్ సీఐ శంకర్ గౌడ్, మరియు మాజీ ఎంపీపీ శ్రీశైలం, ఈరసారపు యాదగిరి గౌడ్, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 23న విద్యాసంస్థలు బందుకు జయప్రదం చేయండి ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ




షాద్ నగర్ జులై 19 (నిజం చెపుతాం)బీ రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న విద్యాసంస్థల బందు పిలుపు నిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉ పాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ పాల్గొని మాట్లాడారు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.బకాయి ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సుమేర్ కార్యదర్శి,శివశంకర్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ కులాలు ఏకమవ్వాలి

**- తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్**

షాద్ నగర్ జూలై 19 (నిజం చెపుతాం)బీతెలంగాణలోని సబ్బండ కులాలు ఏకమవ్వాలని బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ మహాసభ విస్తృత నిర్మాణంలో భాగంగా హైదరాబాదులో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ హాజరయ్యారు. మానపాటి ప్రదీప్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నికల నిర్వహణ చేశారు. తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ చేతుల మీదుగా రాష్ట్ర కార్యదర్శిగా గుండు ఆంజనేయులు నియామక పత్రాన్ని అందుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా దేవేందర్ ను కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఓటు మనకే అనే నినాదంతో బీసీలను గెలిపించుకునే విధంగా అందరూ కృషి చేయాలని తద్వారా రాజ్యాధికారాన్ని సాధించుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బీసీలందరూ విద్య ఉద్యోగ ఆర్థిక రంగాలలో రాణించాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ మాట్లాడుతూ బీసీలలోని సబ్బండ కులాలు ఏకమై అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా గుండు ఆంజనేయులు మాట్లాడుతూ



తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు పూర్తి విశ్వాసంతో రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ బడుగు బలహీన వర్గాలకు బీసీలకు తన వంతు సేవ చేస్తూ బీసీ మహాసభ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిసి మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు బీసీ మహాసభ రాష్ట్రవ్యాప్తంగా కమిటీలు వేసి బీసీలు చైతన్యమయ్యే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కందమూరి బ్రహ్మయ్య , కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణాజీ , రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏ వీ ఎం శ్రీధర్ వర్మ , రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ ,హరిప్రకాష్ గౌడ్ మంజుల, పుష్ప తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యమే మహాభాగ్యం...

**- ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం సీనియర్స్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏర్పాటు**

**- వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్న ఎస్పీ రోహిత్ రాజు**

జూలూరుపాడు (నిజం చెపుతాం న్యూస్) జూలై 19 :జూలూరుపాడు మండల సీనియర్స్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు అనగా 20-07-2025. ఆదివారం మండల పరిధిలోని ఆదివాసీ గ్రామం నల్లబండబోడు గ్రామంలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్స్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొలిపాక చంద్రశేఖర్ తెలిపారు సీనియర్స్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును నల్లబండబోడు గ్రామంలో పాఠశాల నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిం డెంట్ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రారంభించనున్నారు ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు అధునాతన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు ఈ హెల్త్ క్యాంపు ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకువచ్చి సీజనల్ సంబంధిత వ్యాధులు డెంగ్యూ ఫీవర్,మొదలైన జబ్బులకు ఉచితంగా పరీక్షలను నిర్వహించి మందులను అందజేస్తామన్నారు ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి నిష్ణాతులైన వైద్య సిబ్బంది వైద్య శిబిరంలో కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్




బాబురావు,డాక్టర్ రాజశేఖర్ అయ్యప్ప,డాక్టర్ స్రవంతి లు ఆదివాసి గిరిజన గ్రామంలో ఉచిత వైద్య సేవలు అందించనున్నారని అన్నారు నల్లబండబోడు గ్రామంలోని పేదలందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు, అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలందరూ మరియు పరిసర ప్రాంత ప్రజలు కూడా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చిన్నప్పటి నుండే సంస్కృతి సంప్రదాయాల గురించి తెలుసు కోవాలి - ఉమా మహేశ్వరీ.

శేరిలింగంపల్లి, జులై 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ లో నిర్వహించే ఆషాడ మాసం భోనాల ఉత్సవాన్ని శనివారం రోజు బి హెచ్ ఈ ఎల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యాలయ హై స్కూల్ లో విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. చిన్నారులు బోనాలతో అమ్మవారి భక్తి పాటలకు ధ్యాన్సులతో, పోతరాజుల వేషాలతో అలరించారు. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక భోనాలు అని, చిన్నప్పటినుండే వాటి ఔనత్యాన్ని పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరీ తెలిపారు. చదువు తో పాటు విద్యార్థులకు అన్ని విషయాల్లో కూడా అవగాహనా, అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. టీచర్లు, విద్యార్థులు కల్సి బోనాల ఉ



త్సవ%శీ% లో పాల్గొని సందడి చేశారు.

# బోనాల ఉత్సవాలకు అమ్మవార్ల దేవాలయాలు ముస్తాబ్...

గండిపేట్, జూలై 19 (నిజం చెపుతాం): బోనాల ఉత్సవాలకు కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని పలు అమ్మవార్ల దేవాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. ఆదివారం బోనాలు ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా లంగర్ హౌస్ లోని శ్రీ బుజిలి మహంకాళి అమ్మవారి దేవాలయం లో బోనాలు ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గడ్డి చంద్రశేఖర్ తెలిపారు. కాగా బాపు ఘాట్ లో శ్రీ గుండు పోచమ్మ దేవాలయం అందంగా ముస్తాబయ్యాయి. ఈ బోనాల ఉత్సవాల కోసం ఆలయాన్ని రంగురంగుల పూలతో ముస్తాబ్ చేసినట్లు ఆలయ ప్రతినిధి కోయల్కర్ గోవింద్, కోయల్కర్ శ్రీనివాస్ లు తెలిపారు. ఈ దేవాలయంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు బోనాలు ఉత్సవాలు కొనసాగుతాయి పేర్కొన్నారు.



# గోడౌన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు





పాలేరు, జూలై 19 ( నిజం చెపుతాం న్యూస్) 19-07-2025 శనివారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ గ్రామంలోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్ లలో ఉన్న నిల్వలను పరిశీలించారు. కేమికల్స్ ఉపయోగించే విధానాన్ని చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని గోడౌన్ లో పనిచేసే వారిని ఆదేశించారు.10-40 నిమిషాలకు కూడా విధులకు హాజరు కాకపోవడంతో వారిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ఎక్సలెంట్ ఈ.ఎం. హై స్కూల్ లో ముందస్తు బోనాల పండుగ సంబరాలు

**- కరస్పాండంట్ జే.ఎం ఖాన్**

**- ప్రిన్సిపాల్ బాను ఖాన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జూలై 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎక్సలెంట్ ఈ.ఎం హై స్కూల్ బొంబాయి కాలని పాఠశాల నందు ముందస్తు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు పిల్లలు అందరు బోనాలు విషిష్టతను తెలుసుకుని బోనాలు సమర్పించారు పోతురాజు వేషాదరణలో కూడా పిల్లలు చక్కగా అలరించారు. ప్రిన్సిపాల్ బాను ఖాన్ మాట్లాడుతూ గ్రామీణ జీవన సంస్కృతికి, పల్లె జీవన విధానానికి , ప్రకృతి పర్యావర్ణానికి తెలంగాణ ఆడబిడ్డలు అందించే ఒక అద్భుతమైన నివాళి బోనాల పండుగ బోనాల పండుగ .బోనాల పండుగ తెలంగాణ జాతి సాంస్కృతిక ప్రతీక అనీ అన్నారు ప్రతి పండుగ విషిష్టత వాటి గొప్పతనం పిల్లలకి చెప్పాలిసిన బాధ్యతా మన పై ఉంది అన్నారు.అనంతరం పోతురాజులు నృత్యాలు తో అలరించారు.ఈ కార్యక్రమం లో కరస్పాండంట్ జే.ఎం ఖాన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తంబూరి దయాకర్ రెడ్డి కి స్వాగతం తెలియజేసిన పలువురు కాంగ్రెస్ శ్రేణులు

పాలేరు, జూలై 19 ( నిజం చెపుతాం న్యూస్ ) విజయవంతంగా ఉగాండా విదేశీ పర్యటన ముగించుకుని శనివారం స్వదేశానికి, విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి కి స్వాగతం-సుస్వాగతం తెలియ జేసినా, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్ర నాగ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, మోరు రాజు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగం లక్ష్మీనారాయణ, చెన్నారం మాజీ సర్పంచ్ మానుకొండ శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు గుడి బోయిన వెంకటేశ్వర్లు, మరియు నియోజకవర్గ మండల స్థాయి పలువురు కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం తెలియజేసినారు.




# తంబూరి దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన జిల్లా, మండల,కాంగ్రెస్ నాయకులు

పాలేరు, జూలై 19 ( నిజం చెపుతాం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చి శనివారం ఖమ్మం వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా వారిని కలిసి స్వాగత కాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, కూసుమంచి మండలం మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు శనివారం సాయంత్రం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకం



# తెలంగాణ కార్మిక గనుల శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన అల్లాడి పాల్ రాజ్ డేగల వంశీ..

భద్రాచలం జులై 19 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: హైదరాబాదులో తెలంగాణ కార్మిక గనుల శాఖ మంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించిన భద్రాద్రి జిల్లా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ముంపు మండలాల ఇంచార్జ్ డేగల వంశీ, ప్రధాన సమస్యలు అయినా మన భద్రాచలం అభివృద్ధి గురించి మరియు విభజన ప్రక్రియలో భాగంగా కోల్పోయిన భద్రాచలం కి ఆనుకొని ఉన్న ఆ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపే విధంగా ముఖ్యమంత్రి,దృష్టికి రాహుల్ గాంధీ,దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా తెలంగాణ లో కలపాలని దక్షిణ అయోధ్య గా పిలువబడే భద్రాచలం అభివృద్ధికి బాటలు వేయాలని మంత్రి,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి మంత్రిగారు సానుకూలంగా స్పందించి నేను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి మరియు రాహుల్



గాంధీ, దృష్టికి తీసుకువెళ్తానని సాధ్యమైనంత త్వరగా ఆ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ లో కలిపే విధంగా భద్రాచలం అభివృద్ధి కోసం సహాయ పడతానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో నక్కా సందీప్, డేగల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాసెస్

నేరేడుచర్ల, 19(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలోని హై స్కూల్లో చదువుతున్న 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోల్ సెట్టింగ్ టాపిక్ పై మోటివేషనల్ క్లాసెస్ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైది రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ క్లబ్ ట్రెజరర్ సరికొప్పుల నాగేశ్వర రావు విద్యార్థులకి భవిషత్ లో గోల్ ఎలా సాధించాలి,గోల్ సాధించడంలో రకాలు, మార్గాలు గురించి విద్యార్థులకి అవగాహన




కల్పించారు అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం గురించి కూడా అవగాహన కల్పించారు,విద్యార్థులు ఆసక్తి గా,ఉత్సాహంగా పాల్గొన్నారు.. కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లబ్ అధ్యక్షులు సైదిరెడ్డి గారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తరుపున యువ వికాస్ ప్రోగ్రామ్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు ,స్కూల్ అసిస్టెంట్ సిరికొండ అనిల్, ఉపాధ్యాయులు రాఘవ రెడ్డి , వెంకటేశ్వర్లు స్కూల్ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డా నారాయణ రావు సంతాపసభ

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు



గరిడేపల్లి జులై 19(నిజం చెపుతాం)తెలంగాణ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంత ఉద్యమ నిర్మాత కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మరణం వామపక్షాలకు, సీపీఐ కే కాకుండా ప్రజాస్వామ్య వాదులందరికీ తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రోజు గరిడేపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో దొడ్డ నారాయణరావు సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం నవాబులకు, నవాబు సైన్యానికి, రజాకార్లకు, దొరలకు, దేశ్ముకులకు వ్యతిరేకంగా, తుపాకీ పట్టుకొని పేద ప్రజల పక్షాన పోరాడిన యోధుడు ఆయన అని అన్నారు. ఆయన నాయకత్వంలో ఈ ప్రాంతంలో ఉన్న బేతవోలు, లింగగిరి జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి, దొరల అదీనం లో వున్న వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘనత నారాయణరావు దని ఆయన అన్నారు. ఆయన 96 సంవత్సరాల వయసులో కూడా నవ యువకుడిలా ఉండి, పార్టీ నాయకత్వానికి ఎల్లప్పుడూ మార్గ నిర్దేశం చేస్తూ సూచనలు సలహాలు ఇస్తూ ఉండేవారని, ప్రతి పార్టీ కార్యక్రమం లో పాల్గొనేవారని, వారి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. వారి ఆశయ సాధనకు మనమంతా కంకణబద్దులం కావాలని ఈ సందర్బంగా పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సహాయ కార్యదర్శి పోటు పూర్ణచంద్రరావు, పోటు కృష్ణబాబు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకట్ రెడ్డి, మామిడి శీను, తిరగమల్ల కిరణ్, కట్ట అశోక్, బాలశౌరి, పగడాల శీను, సుందరయ్య, మట్టయ్య, పెద్దోజు అనిల్, రామచంద్రు, సాయిలు, నాగయ్య, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణి స్కూల్లో ఘనంగా ముందస్తు తెలంగాణ బోనాల వేడుకలు

### - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జగిత్యాల, జులై 19 (నిజం చెపుతాం)జగిత్యాల : బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు తెలంగాణ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పిల్లలు వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎండి అబ్దుల్ రహమాన్ ప్రిన్సిపాల్ బిసగొని రవి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలంగాణ బోనాల విశిష్టతను వివరించారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పంజాల తిరుపతి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు




# అత్యవసర శస్త్ర చికిత్స ద్వారా నిండు ప్రాణాలు కాపాడిన యశోదకేర్ వైద్య బృందం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 19 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రం పాత గంజి లో ఉన్న యశోద కేర్ ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్. ప్రీతి రెడ్డి స్త్రీ రోగ నిపుణురాలు, డాక్టర్. భరద్వాజ్ అనస్తటిషియా ఇరువురు డాక్టర్ లు అత్యవసర శాస్త్ర చికిత్స నిర్వహించి ఒక మహిళా ప్రాణాలు కాపాడారు. నారాయణపేట మండలం లింగంపల్లి పిల్లిగుండ్ల తండా కు చెందిన వివాహిత మహిళ తీవ్ర రక్తహీనతతో షాక్ గురైంది. (హైపో ఒలిమిక్ షాక్) గురువారం రాత్రి సుమారు రాత్రి 11:30 గంటలకు ప్రాణాపాయస్థితిలో ఉన్న మహిళను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకువచ్చారు. మహిళా రక్తం లో హిమోగ్లోబిన్ స్థాయి 5.6 గ్రాములు ఉన్నట్లు వైద్యులు గుర్తించి మొదట అప్డోమెంట్ పేల్విస్ అల్ట్రాసౌండ్ పరీక్ష నిర్వహించి లోపలి నుండి రక్తస్రావం రావడం గమనించి వెంటనే సిఇసి టి స్కాన్ చేసి పరిశీలించారు. మహిళ ట్యూబెక్టమి ఆపరేషన్ ఫెయిల్ అయి విస్ఫోటనం చెందిన ఎక్టోపిక్ గర్భాధారణ, దాదాపు11ఐ12 సెంటీమీటర్ల పరిమాణంలో పేగులో రక్తం ఉన్నట్టు గమనించారు. వైద్యులు అత్యవసరంగా విధారిత గర్భధారణ తొలగింపు శాస్త్ర చికిత్స చేసి ఎడమ వైపు గర్భాశయం నాళం తొలగించి రక్తస్రావాన్ని నియంత్రించారు. ఇట్టి శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి ఒక మహిళ నిండు ప్రాణాలు కాపాడిన వైద్య బృందానికి మహిళ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మూడవ రోజుకు చేరుకున్న భూ నిర్వాసితుల రిలే దీక్షలు



ఎనారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 18 (నిజం చెపుతాం) న్యాయమైన పరిహారం అందివ్వాలని కోరుతూ నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు గురువారానికి మూడవ రోజుకు చేరుకున్నాయి. ఇట్టి నిరసనలభూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి జిల్లా అధ్యక్షుడు మచ్చేందర్ మాట్లాడుతూరైతుల నుండి బలవంతంగా భూసేకరణ ఆపాలని న్యాయమైనా పరిహారం అందించిన తర్వాతనే భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు న్యాయమైనా పరిహారం అందివ్వకుండా బలవంతంతో , ప్రలోభాలతో ,మోసాలతో భూమిని సేకరిస్తామంటే కుదరదన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ మన ప్రాంతానికి నీళ్లు అందించడానికి నిర్మిస్తున్న ప్రాజెక్టు కోసం తమ భూమిని సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులను సంపూర్ణంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మూడవ రోజుకు చేరుకున్న దీక్షలలో ఎడివెల్లి గ్రామానికి చెందిన రైతులురీలే దీక్షలు పాల్గొన్నారు. గ్రామస్తులుఎస్ నర్సిములు,చింతల అంజప్ప బంగారు అంజప్ప మేకలి కిష్టప్ప, ఈడిగి రాజుకుమార్ గౌడ్ కావలి లింగన్న,అంజప్ప, యల్లపోళ్ల నర్సిములు, కావలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కళారంగానికి అందించిన సేవాలు మరువలేనివి



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 19 ( నిజం చెపుతాం) ఎస్పి బాలు అభిమాన సంఘం వ్యవస్థపకుడు గాయకుడు రాజేందర్ రెడ్డి కళా రంగానికి అందించిన సేవాలు మరువలేనివని ఎస్పి బాలు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తోటి కళాకారులను ప్రోత్సహించలనే ఉద్దేశంతో బాలు అభిమాన సంఘాన్ని స్థాపించి ప్రతి యేటా జిల్లా, రాష్ట్ర స్థాయి లో నృత్య సంగీత పోటీలను నిర్వహించి ఎందరో కళా కారులను ప్రోత్సహించిన గాయకుడు రాజేందర్ రెడ్డి అని అన్నారు. గురువారం రాజేందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రం పరిమళపురం లోని ఆయన స్వగృహం లో చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. కళాకారులకు అయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మమంలో రాజేందర్ రెడ్డి సతీమణి రాద, కుటుంబ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అనంత్ రెడ్డి, లింగి రెడ్డి, కళాకారులు సంగ నర్సింహులు, వసంత్, పాండు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అన్ని రంగాలలో బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమం





### - కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
### - ధర్మపురి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గోన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, జూలై 19 (నిజం చెపుతాం)మహిళలను అన్ని రంగాలలో బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమంను ప్రభుత్వం అమలు చేస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం రోజున ధర్మపురి నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ రాయితీ కింద 4 వేల 683 స్వశక్తి సంఘాలకు 5 కోట్ల 70 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 40 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 32 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా 10 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు. మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడం తో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, శ్రీ, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది...

### - రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్.
### -200 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ.



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 19 ( నిజం చెపుతాం)రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ లు అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనార్టీ కార్పొరేషన్ శాఖ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 200 మంది ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందని, రాబోయే మూడేళ్లలో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ మాట్లాడుతూ నిరుపేద ముస్లిం మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కుట్టుమిషన్లను అందించడం జరుగుతుందన్నారు. ముస్లిం మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.పట్టణంలో రూ.25 లక్షలతో బట్టల కటింగ్ మిషన్, బటన్ మిషన్ లు ఏర్పాటు కు నిధులు కేటాయిస్తామని ఆసక్తి ఉన్న ముస్లిం మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. మిషన్లు రానివారికి మరిన్ని మిషిన్లు కేటాయించి వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్టిఏ బోర్డు సభ్యుడు పోశల్ రాజేష్, పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహమూద్ ఖురేషి, నాయకులు యూసుఫ్ తాజ్,అమీరుద్దీన్, తఖి బాబా దర్గా పీఠాధిపతులు సయ్యద్ గయాసుద్దీన్ ఖాదిరి,గందే చంద్రకాంత్, మనోహర్ గౌడ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ ఇండ్లను నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య



ఊర్కొండ న్యూస్ 19 నిజం చెపుదాం ఈరోజు రేవల్లి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులను కలిసి వారు చేపట్టిన నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఇప్పటికే ప్రారంభించిన అన్ని ఇండ్ల పనులను వేగవంతం చేసి బేస్మెంట్ లెవెల్ పూర్తి కాగానే పంచాయతీ కార్యదర్శి ఫోటో క్యాప్చర్ చేయించుకొన్నట్లయితే మొదటి విడత రూ. 1,00,000/- లు లబ్ధిదారుల ఖాతాకే నేరుగా జమచేయబడతాయని మరొక్కసారి లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి వనమహోత్సవ లక్ష్యానికి అనుగుణంగా ఎక్కువ మంది కూలీలను పనిలో పెట్టి త్వరగా గుంతలు తీయడం, మొక్కలు నాటించడం పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా శ్రీమతి రోజా, టి. ఏ., శ్రీ సురేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థులతో ఆటో బోల్తా, 12 మంది గాయాలు

జడ్చర్ల జులై19, (నిజం చెపుతాం) జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలంటూ ఆదేశాలుజడ్చర్ల నుండి గంగాపురం వైపు వెళ్తున్న ఆటో బోల్తా పడిన ఘటనలో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో ఆటోలో 9 మంది కళాశాల విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి వెంటనే స్పందించి, తీవ్రంగా గాయపడి జడ్చర్ల ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు.



# దేశవ్యాప్తంగా యువత తరలిరండి

**- జాతీయ యువజన మహోత్సవాల గోడ పత్రికను విడుదల చేసిన కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్**







కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు ) జులై 19:-స్థానిక ఎంపీ కార్యాలయంలో గౌరవ కాకినాడ పార్లమెంటు సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ను సి. వై.ఎఫ్. ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ,వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత రెవ.డాక్టర్. బి హెచ్. వి .మూర్తి రాజు మరియు సి.వై.ఎఫ్. బృందం మర్యాద పూర్వకముగా కలిశారు. యువతను సన్మార్గంలో నడిపించడానికి స్పోర్ట్స్ గ్రౌండ్, గ్రంథాలయం, కమ్యూనిటీ హాల్, అవసరం అని తెలిపారు. ఈ సందర్భంగా అక్టోబర్ లో జరగబోవు యువజన మహోత్సవాల గోడ పత్రిక ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపిస్తున్న మూర్తి రాజు నాకు అత్యంత ప్రియ స్నేహితుడు అని, వారు ఏ కార్యక్రమం చేపట్టిన ఎప్పుడూ విజయ పతాకాలు ఎగురవేస్తారని, ఈ సంవత్సరము కూడా మరింత విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. దేశ నలుమూలల నుండి యువత హాజరై "సంస్కారం" అనే టైటిల్ తో అక్టోబరు 1 %౧% 2 తేదీలలో జరగబోవు జాతీయ యువజన మహోత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. దానికి నా పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి రెవ. విక్లీఫ్, సివైఎఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ రెవ. కె. సత్య సునీల్, దూది. పాల్ శ్రీనివాస్,తెలుగు రవికుమార్, పాస్టర్ చైతన్య, బ్రదర్ అర్జున్, బ్రదర్ మచ్చబుజ్జి బాబు, బ్రదర్ నాయుడు జయబాబు, రెవ మోసా అబ్రహం తదితరులు పాల్గొన్నారు....

# చిన్నవర్షానికే రోడ్ల ముంపా?....

**-ఇదేనా నగరాభివృద్ధి**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)జులై 19: -ఇటీవల నగరంలో ముంపుబారిన పడకుండా వుండేందుకు పలు మేజర్ డ్రెయిన్లలో పూడికతీతపనులకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో పలుచోట్ల స్థానిక ఎమ్మెల్యే కొండబాబు ఆధ్వర్యంలో అట్టహాసంగా పనులు ప్రారంభించారు. గత కొంతకాలంగా కాకినాడ నగరంలో పలు ప్రధాన ప్రాంతాలన్నీ ఆక్రమణలకు గురవుతున్నాయి. ఈ తరుణంలో కొందరు ఏకంగా డ్రెయిన్లమీద ర్యాంపులు నిర్మించి వ్యాపారాలు సాగిస్తున్నారు. వీటిపై సమాచారం అందించాల్సిన సచివాలయ సిబ్బంది మీనమేషాల్లెక్కిస్తుంటే, వాటిని కూల్చవద్దని, డ్రెయిన్లలో పూడికతీత పనులు చేపట్టవద్దని కోరుతూ కొందరు స్థానిక టీడీపీ నాయకులు అడ్డుకోవడం విశేషం. విషయానికొస్తే నగరంలో శనివారం సాయంత్రం



4గంటల ప్రాంతంలో పది నిమిషాలపాటు వర్షం కురిసింది. వర్షం కురిసి తక్కువ సమయమైనప్పటికీ మెయిన్ రోడ్డు, సినిమారోడ్డు, తిలక్ వీధి, కల్పనసెంటర్ తదితర ప్రాంతాలన్నీ వానధాటికి ముంపునకు గురయ్యాయి. రోడ్లపై మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. మున్సిపల్ విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించిన పూడికతీత పనులు ఏ మేరకు చేపట్టారో ఇప్పటికైనా అధికారులు తెలుసుకోవాలి. కొందరైతే పూడిక తీసే సమయంలో సమీప దుకాణాలవద్ద గ్రిల్స్ ఏర్పాటుచేస్తామంటూ సొమ్ములు కూడా వసులు చేశారు. పూడికతీత పనులను పర్యవేక్షించే నాధుడే లేకపోవడంతో ఇలా కొందరు తూతూమంత్రంగా కొనసాగాయనడంలో సందేహం లేదు. ప్రజారోగ్యవిభాగం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల మధ్య సమన్వయలోపం కారణంగా ఆక్రమణలు కూల్చడానికి వెనుకంజ వేస్తున్నారు. దాంతో ఆక్రమణలు అధికమై ముంపునకు కారణంగా నిలుస్తున్నాయి. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై సిటీ ఎమ్మెల్యే దృష్టి సారించకపోతే స్మార్ట్ సిటీ పేరుకు మచ్చఏర్పడే అవకాశముందని నగరవాసులు పేర్కొంటున్నారు.

# పెరల్ ఇన్ఫినిటీలో బోనాల సంబరాలు..





**హుజూర్ నగర్,జూలై19,(నిజం చెపుతాం)** హుజూర్ నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో లో తెలంగాణ పండగ అయినా బోనాల పండగ ఉత్సవాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు తెలంగాణ బోనాల సంస్కృతిని ప్రతిబింబించేలా గ్రామ దేవతల, పోతురాజుల వేషధారణల అలంకరణలో అలరించారు . ఈ సందర్భంగా పాఠశాల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాష్, ప్రిన్సిపాల్ మురుగన్ లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఐనా బోనాల పండుగ ప్రాధాన్యత ,తెలంగాణ సంస్కృతిని విద్యార్థులకు తెలియజేస్తు,సంబరాలు నిర్వహించామన్నారు.విద్యార్థులు చిన్నతనం నుండి మన తెలుగు సంస్కృతులను అలవర్చుకోవాలన్నారు. చదువుతోపాటు రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమావతి ,అరుణకుమారి, అనూష, వందన ,ఝాన్సీ, కృష్ణకుమారి, విద్య, సంధ్య,నాగరాజు ,బాలకృష్ణ, విద్యార్థులుపాల్గొన్నారు.

# ఊలపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**- తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)**



చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 19.. నిజం చెపుతాం న్యూస్...బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా టిడిపి నియోజవర్గ ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్తులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దాదాపుగా 12 కోట్ల 10 లక్షల 63,000 వేల రూపాయలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ 11 సంవత్సరాల కాలంలో ప్రధాని మోదీ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కర పత్రాలను గ్రామస్తులకు అందజేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనపర్తి నియోజకవర్గంలో జరిగినటువంటి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ది మొత్తం రూ. 160.3 కోట్ల 3 లక్షలు, రైల్వే శాఖ నుండి 292 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా పొందిన లబ్ది మొత్తంగా 452.2 కోట్ల రూపాయలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సురేష్ కుమార్ రెడ్డి, అశోక్, అర్జున్ చౌదరి, మద్దూరి బుజ్జి, గ్రామ సర్పంచ్ రమ్య శివా, కుమార్, కాసులమ్మ,సూరిబాబు,సత్తిబాబు,గంగాధర్, బిక్కవోలు మండల కూటమి నాయకులు, బిక్కవోలు మండల అధికారులు ఊలపల్లి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

# అభివృద్ధి సంక్షేమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొండబాబు**

కాకినాడ, జూలై 19 (నిజం ప్రతినిధి):అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేద వారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి స్థానిక 36 వ డివిజన్ నందు పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతి అమలు గూర్చి వివరించారు. ఈ



సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి పేద వారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పని చేస్తుందని, ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాల వారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నల్లూరి శ్రీనివాస్, ఆకెళ్ళ ప్రసాద్, నల్లూరి తులసి, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, చాట్ల వీరబాబు, చీకట్ల వాసు, సత్యంశెట్టి రాజేష్, ఉప్పులూరి వీరభద్రరావు, పొట్నూరి ధనలక్ష్మి, దారపు శ్రీను, పాపా రెడ్డి, పెమ్మాడి సాయి ప్రసన్న, అట్ల మధుశ్రీ, కర్రీ మహేష్, సరగడ గృహలక్ష్మి, లంక వరప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ చింతా పేరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి..



**- బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ**

బాపట్ల (నిజం చెపుతాం) జ్వరము, జలుబు వంటి లక్షణాలు కనబడితే వెంటనే వైద్యుని సంప్రదించి అవసరమైతే రక్త పరీక్షలు చేయించుకొని తగిన మందులు వాడాలి,పరిశుభ్రమైన నీటిని మాత్రమే తాగాలి,అపరిశుభ్రమైన నీటిని త్రాగటం వల్ల డయేరియా వచ్చే అవకాశం ఉంటుంది.. ప్రజలు తప్పక కాచి చల్లార్చిన నీరు త్రాగుతూ, వేడి ఆహారాన్ని మాత్రమే తినాలి,ఈ మధ్యకాలంలో ఏరియా హాస్పిటల్ నందు ఎక్కువ శాతం లో పాము కాటుకు గురైన కేసులు నమోదు అవుతున్నాయి. పొలాలకు వెళ్లే ప్రజలు షూ ధరించి పాము కాటుకు గురవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ఏరియా హాస్పిటల్ నందు ప్రస్తుతం రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయి. స్వచ్ఛందంగా ఎవరైనా రక్తదానం చేయాలి అనుకున్న వారు హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు సంప్రదించగలరు. రక్తదానం చేయండి ప్రాణాన్ని నిలబెట్టండి ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

# కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం...







కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 19:- ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం కాకినాడ కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు కలెక్టరేట్ ఆవరణలో ఉన్న వికాస, పౌరసరఫరాలు, డ్వామా ప్రణాళిక శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇతర సిబ్బందితో కలిసి కలెక్టరేట్ ఆవరణంలోని పరిసరాలను శుభ్రం చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామంటూ మానవహారం నిర్వహించారు. అనంతరం డీఆర్వో వెంకటరావు అందరి చేత స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. డిఆర్ఓ వెంకట్రావుతో పాటుగా వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు కలెక్టరేట్ ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్, వికాస పీడీ కె లచ్చారావు, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాలో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు



బాపట్ల ( నిజం చెపుతాం )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణలో భాగంగా 3 వవార్డు రాజీవ్ గాంధీ కాలనీ వద్ద మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారైనా జె. వెంకట మురళి మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమమునకు జిల్లా అధికారులైన రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ డి. గంగాధర్ గౌడ్ , బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారిణి పి.గ్లోరియా , బాపట్ల తహసిల్దార్ షేక్ సలీమా హాజరయ్యారు. ఇతర జిల్లా అధికారులు, వివిధ కళాశాలల పాఠశాలల విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు,పట్టణ ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుబజార్ లో ప్లాస్టిక్ కవర్లు నిషేధం



మచిలీపట్నం, జూలై 19,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ హితం కోసం ప్లాస్టిక్ కవర్లను నిషేధించిందని ,వ్యాపారులు దానిని వినియోగించ వద్దని బందరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని ఆదేశించారు.బందరు రైతుబజార్ ను కుంచె నాని తనిఖీ చేసారు.వ్యాపారాలు చేసుకొనే వారి వివరాలు,ఎన్నాళ్ళు నుండి ఇక్కడ వ్యాపారాలు సాగిస్తున్నారు,పంట ఎక్కడ ఉంది తదితర విషయాలను అడిగితెలుసు కున్నారు.అర్హులు మాత్రమే రైతు బజార్ లో వ్యాపారాలు చేసుకోవాలని స్పష్టం చేసారు.స్వచ్ఛా ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ కవర్లు నిషేధం కొనసాగుతోందని చెప్పారు.వాటిని వ్యాపారులు వినియోగించ వద్దని కోరారు.అనంతరం రైతు బజార్ కార్యాలయం లోని రికార్డులను తనిఖీ చేశారు. రోజువారీ వివరాలను సక్రమంగా ఉంచాలని ఎస్టేట్ మేనేజర్ బలి చక్రవర్తి కి సూచించారు.తొలుత రైతుల చేత ,సిబ్బంది చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పీవి ఫణి కుమార్,మంచాల రాంబాబు,విన్నకోట రమేష్,జి.రవి ప్రసాద్,భట్రాజు రామ శేఖర్,జెనసేన పార్టీ నాయకులు తోట రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు







నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జులై 19 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పదాల పెద వుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ చెస్ దినోత్సవం ను పాఠశాల వ్యాయామ దర్శకులు లయన్ ద్వారంపూడి యువరాజా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీ సూర్య విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలను క్లబ్ అధ్యక్షులు లయన్ సబ్బెళ్ల శ్రీనివాసరెడ్డి ,క్లబ్ కార్యదర్శి లయన్ ద్వారంపూడి యువ రాజారెడ్డి ఏర్పాటు చేశారు.విద్యార్థులకు చెస్ క్రీడ పట్ల అవగాహన కల్పించి ఆరు నుంచి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత మేధాసంపత్తిని వెలికితీయడానికి చెస్ క్రీడ బాగా ఉపయోగపడుతుందని, విద్యార్థులను మానసిక ఒత్తిడి నుండి బయటపడడానికి చెస్ క్రీడ దోహదం చేస్తుందని,విద్యార్థులందరూ చెస్ పట్ల అవగాహన కలిగి క్రీడలో రాణించాలని విజేతలైన ధనుష్,లీలా స్వాతి,బాల సాయినిఖిల్,సూర్య ,శశి ,అక్షర,సాయి సుష్మలకు బహుమతులు అందజేసిన లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీ సూర్య వారికి పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు నాగబాబు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు చిలుకూరి శ్రీనివాసు,డ్రాయింగ్ మాస్టర్లు రమణమూర్తి,ఆదినారాయణ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గవర్నర్ ను కలిసిన గోల్కొండ మహంకాళి అమ్మవారి టెంపుల్ పూజారి సాయిబాబా చారి...



గండిపేట్, జూలై 19 (నిజం చెపుతాం): రాజ్ భవన్ లో జరిగిన బోనాల ఉత్సవాలకు గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి టెంపుల్ పూజారి సాయిబాబా ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిసి, మెమొంటోను అందజేసి బోనాల ఉత్సవాల లో పాల్గొన్నారు. ఈ బోనాల ఉత్సవాల్లో భాగంగా గవర్నర్ సతీమణి ని కూడా కలిశారు. సాయిబాబా చారి తో పాటు యాదగిరి చారి, ప్రశాంత్ చారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో'ప్రపంచ ఆర్థో రీటైనర్స్ దినోత్సవం

కాకినాడ, జూలై 19 (నిజం ప్రతినిధి): స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల చే ప్రపంచ రీటైనర్స్ దినోత్సవం సంధర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల మాట్లాడుతూ అంతర్జాతీయ రిటైనర్ దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 19న జరుపుకుంటారని, ఆర్థోడాంటిక్ చికిత్స తర్వాత దంతాలను సరైన స్థానంలో ఉంచడానికి ఉపయోగించే రిటైనర్లను గుర్తుచేసే రోజు అని అన్నారు.ఒక క్రమపద్ధతి లో ఉన్న దంతాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి మరియు వ్యక్తులు నవ్వుతూ సంతోషంగా ఉండటానికి సహాయపడతాయని అన్నారు.ఇప్పుడున్న అత్యుత్తమ వైద్య విధానంతో ఎత్తు మరియు వంకర పలువరుస తో ఇబ్బంది పడుతున్న వారికి ఎలైనర్స్ వైద్య విధానం తో అత్యంత సులువైన పద్దతితో చక్కటి పలువరుసని సాధించగలుగుతున్నామని తెలిపారు.ఆర్థోడాంటిస్ట్ డా.స్వరూప్ మాట్లాడుతూఆర్థోడాంటిక్స్‌లో, మేము మూడు ప్రాథమిక రకాల ఆర్థోడాంటిక్ రిటైనర్‌లను అందిస్తున్నామని,అవి శాశ్వత రిటైనర్‌లు, స్పష్టమైన క్లియర్ రిటైనర్‌లు మరియు హాలీ రిటైనర్‌లు అని అన్నారు. దుర్వాసన, నోటి ఇన్ఫెక్షన్లు మరియు దంతాలకు హాని కలిగించే హానికరమైన బ్యాక్టీరియా పేరుకుపోకుండా నిరోధించడానికి రిటైనర్‌లను సరిగ్గా శుభ్రం చేయడం చాలా ముఖ్యమని, నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ రిటైనర్‌లను శుభ్రం చేయడానికి రిటైనర్ క్లీనర్ మరియు మృదువైన బ్రష్‌లనూను ఉపయోగించడం మంచిది అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర





కాకినాడ, జూలై 19 (నిజం ప్రతినిధి)శనివారం ఉదయం కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఆధ్వర్యంలో " స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో భాగంగా కాకినాడ బీచ్ తీరంను పరిశుభ్ర పరిచే కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ ఉన్నత అధికారులు మరియు సిబ్బంది పాల్గొని కాకినాడ బీచ్ తీరాన ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఏరి వేయడం జరిగింది. పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంపై కాకినాడ జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, వాటికీ బదులుగా లోహపు, గాజు బాటిల్స్, కాగితపు ప్యాకింగ్, గుడ్డ సంచులు వంటి పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను వినియోగించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ల పరిధిలోని అన్ని సర్కిళ్లు, పోలీస్ స్టేషన్లలో అధికారులు %డ% సిబ్బంది తమ కార్యాలయ పరిసరాలలో ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని సృష్టించే పనిలో నిమగ్నమయ్యారు. కార్యాలయాల్లో ప్లాస్టిక్ ఉత్పత్తుల ఉపయోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణాన్ని రక్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన ఎం జె వి భాస్కరరావు, అదనపు ఎస్పీ ఏ ఆర్ శ్రీనివాస రావు, ఎస్డిపిఓ కాకినాడ పాటిల్ దేవరాజ్ మనీష్, డి.ఎస్.పి ఏ ఆర్ శ్రీహరి బాబు, కాకినాడ రూరల్ ఇన్ స్పెక్టర్ డి ఎస్ చైతన్య కృష్ణ, రిజర్వు ఇన్స్పెక్టర్ నరసింహ మూర్తి, తిమ్మాపురం ఎస్సై గణేష్ మరియు క్యూ ఆర్ టి, ఎస్పీఎఫ్ టీమ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ పొల్యూషన్ ఇక అంతం చేయాలి









కాకినాడ, జూలై 19 (నిజం ప్రతినిధి):ప్లాస్టిక్ కాలుష్య ప్రమాదం నుంచి సమాజాన్ని తప్పించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి. వీరపాండ్యన్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కాకినాడ ఆనంద భారతి గ్రౌండ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ట్రైనీ కలెక్టర్ మానీషా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ, ప్లాస్టిక్ పొల్యూషన్ కారణంగా జరిగే దుష్ప్రభావాలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను, పట్టణ మహిళలు వేసిన రంగోలిలను జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ...ప్లాస్టిక్ వస్తువులు వినియోగించడం ద్వారా ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించుకుని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజం తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రస్తుత రోజుల్లో ఈ సమాజానికి ప్లాస్టిక్ పొల్యూషన్ తో పెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించాలని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులు వాడకం అనేది ఒక రోజుతోనే సాధ్యం కాదని, మన అందరి దయనందిని జీవితంలో ఒక పద్ధతి ప్రకారం చిన్న చిన్న మార్పులతో ప్లాస్టిక్ వస్తువు వాడకాన్ని నియంత్రించవచ్చని ఆయన వివరించారు. దీని ద్వారా ఈ కాకినాడ పట్టణం, కాకినాడ జిల్లా ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు. తమ వార్డు/గ్రామం, తమ ఇంటి పరిసరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ పొల్యూషన్ అంతం చేసేందుకే చేపట్టవలసిన చర్యలను ప్రజలకు అందరికీ అర్థమయ్యేలా స్టాల్స్ ఏర్పాటు చేశారని, రంగోలిలు వేశారని మెప్మా మహిళా సంఘాల సభ్యులను జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా అంతటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత జూన్ నెల యోగాంధ్ర కార్యక్రమం కారణంగా ఈ కార్యక్రమం నిర్వహించుకోలేదన్నారు. ఈ నెలలో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్లాస్టిక్ పొల్యూషన్ కి అంతం అనే నినాదంతో నిర్వహించుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్లాస్టిక్ వాడకం నిషేధం అనేది ఒక రోజులోనే సాధించలేమని.. నిత్య జీవితంలో మార్పులు చేసుకోవడం ద్వారా ప్లాస్టిక్ నిషేధం వాడకాన్ని సంపూర్ణగా సాధించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో ప్లాస్టిక్ వాడకం నిషేధం కాకినాడ కలెక్టరేట్ నుంచే ప్రారంభించడం జరిగింది జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాముఖ్యంగా ఈ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణంలో వస్తున్న మార్పులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యం భారీ నుంచి మన జిల్లాను, పరిసరాలను కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలన్నారు. మంచి జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారానే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నియంత్రించవచ్చని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు. ఈ సందర్భంగా కాకినాడ పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి, రంగోలిలో పాల్గొన్న మహిళలను, ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఎమ్మెల్సీ పద్మశ్రీ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ. సుధాకర్, మెప్మా పీడీ బి.ప్రియంవద, డీఎం అండ్ హెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, ఎంహెచ్ఓ డా.కె.పృథ్వీచరణ్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2019 ఎన్నికల ముందు నేను మోసపోయాను: తిరుపతిలో సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తిరుపతిలో పర్యటించారు. నగరంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. పరిసరాలే కాకుండా సమాజం కూడా క్లీన్ గా ఉండాలన్నారు. "రాజకీయాలు కలుషితమయ్యాయి. నేర చరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్తను ఊడ్చేసినట్లుగానే రాజకీయాల్లో ఉన్న మలినాన్ని కూడా క్లీన్ చేయాలి. నేర రాజకీయాలు మనకు అవసరమా? వాటిని అడ్డుకోలేమా? ప్రజలు ఆలోచన చేయాలి.. 2019 ఎన్నికలకు ముందు నేను మోసపోయాను. సాక్షి అనే ఒక పత్రిక పెట్టారు. దాంతో చేసేవన్నీ వెధవ పనులే. పేరు మాత్రం సాక్షి. బాబాయ్ గుండెపోటుతో చనిపోయాడని సాక్షిలో వేశారు. సాయంత్రానికి గొడ్డలిపోటు అని డ్రామాలాడారు. చివరకు నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి పత్రికలో రాశారు. ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు. మళ్లీ మళ్లీ మోసం చేస్తే మనం మోసపోవాలా?" అని సీఎం ప్రశ్నించారు.